


ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:251 మంగళవారం ,4-11-2025 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## లండన్ లో పారిశ్రామిక దిగ్గజాలతో
# ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

### - ఏపీలో భారీ పెట్టుబడులకు లండన్ పారిశ్రామికులు సంసిద్ధం



**అమరావతి, నవంబర్ 3 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ లో భారీ పెట్టుబడులకు లండన్ లోని పారిశ్రామికులు తమ సంశిద్ధతను వ్యక్తం చేశారు. లండన్ పర్యాటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రతినిధుల బృందానికి ఈ మేరకు వారు తమ అంగీకారం తెలిపారు. ముఖ్యంగా హిందుజా గ్రూప్ భారత చైర్మన్ అశోక్ హిందుజా, యూరప్ లోని హిందుజా గ్రూప్ చైర్మన్ ప్రకాశ్ హిందుజా, హిందుజా రెన్యువబుల్స్ ఫౌండర్ శోమ్ హిందుజాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమైయారు. ఈ సందర్బంగా ఏపీలో ఉన్న పెట్టుబడుల అవకాశాలను వారికి ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్బంగా రాష్ట్ర ప్రభత్వం హిందూజా గ్రూప్ తో ఏపీ ప్రభుత్వ ఒప్పందం కుదుర్చుకుంది. హిందూజా సంస్థ దశలవారీగా ఏపీలో రూ.20 వేల కోట్ల పెట్టుబడి పెట్టాలని హిందూజా గ్రూప్ నిర్ణయం తీసుకుంది.విశాఖలో ఉన్న హిందుజా పవర్ ప్లాంట్ సామర్ధ్యాన్ని మరో 1,600 మెగావాట్ల ఉత్పత్తి పెంచేందుకు కూడా వారు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. అలాగే రాయలసీమలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి యూనిట్ లను ఏర్పాటు చేసే అంశంపై ఒప్పందం చేసుకున్నారు. కృష్ణా జిల్లా మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ప్లాంట్ ఏర్పాటు, రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్వర్క్ ఏర్పాటు అంశంపై కుదిరిన అవగాహనా ఒప్పందంకుదిరింది. ఏపీలో గ్రీన్ ట్రాన్స్ పోర్ట్ ఎకో సిస్టంను అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి హిందూజా గ్రూప్ సహకారం అందించనుంది.

## లండన్‌లో ఫలిస్తున్న సీఎం చంద్రబాబు ప్రయత్నాలు



- రూ.20,000 కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చిన హిందుజా
- ఈవీ తయారీ - నెట్వర్క్ ప్లాంట్ల ఏర్పాటుకు అంగీకారం
- విశాఖ విద్యుత్ కేంద్రంలో మరో 1,600 మె.వా. సామర్ధ్యం పెంపు
- సీఎం సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో హిందుజా ఒప్పందం

### ప్రధాని నరేంద్ర మోదీ ని
# కలవనున్న టీమిండియా!




**(న్యూఢిల్లీ నుంచి)**

మహిళల వన్డే ప్రపంచకప్‌లో చారిత్రక విజయం సాధించి, మొదటిసారి కప్పును ముద్దాడిన భారత జట్టు సభ్యులు ప్రధాని మోదీని కలవనున్నారు. ఐసీసీ మెగా టోర్నీ విజేతలుగా నిలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన బుధవారం ఢిల్లీలో ప్రధానితో సమావేశం కానున్నట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ చారిత్రక విజయాన్ని పురస్కరించుకుని బీసీసీఐ జట్టుకు రూ. 51 కోట్ల భారీ నగదు బహుమతిని పకటించింది. ఆదివారం నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైన ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా అద్భుత ప్రదర్శన చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' షఫాలీ వర్మ (87) అద్భుత ఇన్నింగ్స్, 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' దీప్తి శర్మ (58) మెరుపులతో 7 వికెట్లకు 298 పరుగుల భారీ స్కోరు సాధించింది.అనంతరం లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ (101) శతకంతో పోరాడినా, భారత బౌలర్ల ధాటికి తలవంచక తప్పలేదు. ముఖ్యంగా దీప్తి శర్మ 5 వికెట్లతో సత్తా చాటడంతో దక్షిణాఫ్రికా 246 పరుగులకే ఆలౌట్ అయింది. దీప్తి ఆఖరి వికెట్ తీయగానే దేశవ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి.

## విశాఖ సమ్మిట్‌లో
# 'టెక్స్ టైల్స్' ఎంవోయూలు

### - రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత




**అమరావతి, నవంబర్ 3 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరగనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ లో టెక్స్ టైల్స్ రంగంలో ఎంవోయూలు చేసుకోబోతున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. విశాఖ సమ్మిట్ లో రెండు స్టాళ్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సోసిడియా, కమిషనర్ రేఖారాణి, ఇండస్ట్రీస్ కార్యదర్శి యువరాజ్ తో మంత్రి సవిత సోమవారం సమావేశమయ్యారు. పార్టనర్ షిప్ సమ్మిట్ లో భాగంగా టెక్స్ టైల్స్ రంగంలో ఎంవోయూలకు ప్రత్యేక సమయం కేటాయిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

## ఆంధ్రప్రదేశ్ కి పెట్టుబడుల జాతర...




**అమరావతి, నవంబర్ 3 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** ఏపీ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరో భారీ ముందడుగు వేస్తోంది. పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తూ, రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా ప్రతిష్ఠాత్మక 'సీఐఐ భాగస్వామ్య సదస్సు'ను జరగనుంది . ఈ సదస్సు ద్వారా రాష్ట్రంలోకి రూ.9.8 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, 7.5 లక్షల ఉద్యోగాలను సృష్టించే దిశగా కీలకమైన 410 అవగాహన ఒప్పందాలు కుదరనున్నాయని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఈ సదస్సు కేవలం పెట్టుబడులకే పరిమితం కాకుండా.. ప్రజలు, ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థల మధ్య ఒక బలమైన త్రైపాక్షిక భాగస్వామ్యానికి నాంది పలుకుతుందని స్పష్టం చేసింది.ఈ సదస్సు వివరాలను ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలను సృష్టించాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ సదస్సు ఒక శుభారంభం (కర్టెన్ రైజర్) వంటిదని ఆయన అభివర్ణించారు. అభివృద్ధిని కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి విస్తరింపజేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రానికి వచ్చే ప్రతి పెట్టుబడి, యువత సాధికారతకు దోహదపడాలన్నదే తమ ఆశయమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, "వేగాన్ని కోరుకునే కంపెనీలు, ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకుంటాయి" అనే నినాదాన్ని ఆయన ఆవిష్కరించారు."ఈ సదస్సు మన ప్రజలు, మా ప్రభుత్వం, భవిష్యత్ ప్రణాళికలు కలిగిన కార్పొరేట్ సంస్థల మధ్య ఒక గొప్ప భాగస్వామ్యం. ఇక్కడ కుదిరే ప్రతి ఒప్పందం మన యువత కలలకు మేము ఇచ్చే హామీ.


### ప్రముఖ ఆలయాల్లో భక్తుల భద్రత...
# సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి




- కార్తీక మాసం రద్దీకి తగిన విధంగా ఏర్పాట్లు అవసరం
- దేవాదాయ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలి
- భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూ లైన్లు నిర్వహించాలి
- కాకినాడ జిల్లా యంత్రాంగానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశం

**అమరావతి, నవంబర్ 3 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో కాకినాడ జిల్లా పరిధిలోని ప్రముఖ క్షేత్రాల్లో భక్తుల భద్రత, సౌకర్యాల కల్పనపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. క్యూ లైన్ల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ, భద్రతాపరమైన అంశాలపై తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడా భక్తులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. కాకినాడ జిల్లా పరిధిలో ప్రముఖ శైవ క్షేత్రాలయిన సామర్లకోట కుమార భీమేశ్వరస్వామి ఆలయం, పిఠాపురం శ్రీ పాద గయ, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయాలతోపాటు పలు ప్రధాన ఆలయాల్లో కార్తీక మాసంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులకు పుణ్య క్షేత్రాలు, దేవాలయాలలో ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "కాశీబుగ్గ ఘటన నేపథ్యంలో దేవాదాయ శాఖ ఆలయాల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రసిద్ధ క్షేత్రాలతోపాటు ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నిర్వహణలో ఎన్ని ఆలయాలు ఉన్నాయో దేవాదాయ శాఖ అధికారులు నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తక్షణమే అందించాలని సూచించారు. అక్కడ కూడా రద్దీ విషయమై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ నెల 5వ తేదీన కార్తీక పౌర్ణమి ఉన్నందున ఆ రోజు, ఆ తరవాతి రోజు ఉండే రద్దీని అంచనా వేసుకోవాలని, ముఖ్యంగా శని, ఆది, సోమవారాల్లో భక్తుల సంఖ్య ఊహించని విధంగా పెరుగుతోంది. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయ, పోలీసు, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి.

# ఎంఎస్ఎంఈ పార్కుల్లో
## మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి




- రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- 175 ఎంఎస్ఎంఈ పార్కులకు పెద్ద పీట
- పారిశ్రామిక రంగ పురోగతిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని మంత్రి ఆదేశం

**అమరావతి, నవంబర్ 3 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో అభివృద్ధి చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కులలో మౌలిక వసతుల కల్పన త్వరితగతిన చేపట్టాలని, వీలైనంత త్వరగా నీరు, రోడ్లు, విద్యుత్ తదితర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని 5వ బ్లాక్ లో ఉన్న సమావేశ మందిరంలో ఎంఎస్ఎంఈ,

## కల్తీమద్యం సూత్రధారులందరినీ
# బయటకు లాగుతాం

- తప్పు చేసి కులం కార్డు వాడుకుంటే తాట తీస్తాం
- ప్రభుత్వాన్ని అస్థిరపరచడమే లక్ష్యంగా మద్యం కల్తీ
- దొంగల బండిలా వైసీపీ తయారైంది
- కల్తీ మద్యం, డ్రగ్స్ వ్యాపారాలలో వైసీపీ నేతల పాత్ర హేయం
- పక్కా ఆధారాలతోనే జోగిని సిట్ అరెస్టు చేసిందన్న మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి, నవంబర్ 3 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** రాష్ట్రంలో కల్తీ మద్యం పాత్రధారులతో జోగి రమేష్ బంధాలపై పక్కా ఆధారాలు ఉండడంతోనే సిట్ అరెస్టు చేసిందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. నకిలీ మద్యం తయారీకి జోగి రమేశ్ ఏవిధంగా కుట్ర చేశారో జనార్ధనరావు స్టేట్మెంట్‌తో బయట పడింది. గత ప్రభుత్వంలో నకిలీ మద్యం వల్ల 30 వేల మంది చనిపోయారు. వేలాది మంది కిడ్నీ, లివర్ సమస్యలతో ఇప్పటికీ ఆస్పత్రుల్లో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రజల ప్రాణాలు తీసి, ఆస్తుల్ని కొల్లగొట్టిన వైసీపీ నేతలు తమ బండారం బయటపడి ఆధారాలతో అరెస్టు చేస్తే కులం పేరు వాడుకోవడం సిగ్గుచేటు అని ధ్వజమెత్తారు. ప్రజల దృష్టి మళ్లించి, ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలు చేస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సిట్ విచారణ చేపట్టడంతో.. జోగి రమేష్ పాత్ర మొత్తం బయటపడింది.




## నేడు కృష్ణా జిల్లాలో వైయస్ జగన్ పర్యటన

**తాడేపల్లి: నవంబర్ 3 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రేపు (04.11.2025, మంగళవారం) కృష్ణా జిల్లాలో పర్యటించనున్నారు. మోంథా తుపాను ప్రభావం తో దెబ్బతిన్న పంట పొలాలను ఆయన పరిశీలించి, అక్కడే రైతులతో మాట్లాడునున్నారు. మంగళవారం ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి పెనమలూరు సెంటర్, ఉయ్యూరు బైపాస్, పామర్రు బైపాస్ మీదుగా పెడన నియోజకవర్గం గూడ వారు చేరుకుంటారు. మోంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలిస్తారు. అక్కడి నుంచి మధ్యాహ్నం అవనిగడ్డ హైవే మీదుగా తాడేపల్లి చేరుకుంటారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం షెడ్యూల్ విడుదల చేసింది




### బస్సు ప్రమాదంపై
## కేసీఆర్, కేటీఆర్ స్పందన

**చేవెళ్ల నవంబర్ 3 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగినరోడ్డు ప్రమాదంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొన్న దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు మృతి చెందడం పట్ల వారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై కేసీఆర్ స్పందిస్తూ... ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు.

# విశాఖ సమ్మిట్ లో 'టెక్స్ టైల్స్' ఎంవోయూలు



(మొదటిపేజీ తరువాయి )

ఇప్పటికే ఏపీలో టెక్స్ టైల్స్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన పెట్టుబడిదారులను విశాఖ సమ్మిట్ కు తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు... ఎంతమేర పెట్టుబడులు పెడుతున్నారో..? మంత్రి అడిగి తెలుసుకున్నారు.

**విశాఖ సమ్మిట్ లో 2 స్టాళ్లు ఏర్పాటు**

విశాఖ సమ్మిట్ లో భాగంగా ఏపీ పెవిలియన్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ పెవిలియన్ లో రెండు స్టాళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. అందులో ఒక దానిలో ఓడీ ఓపీ అవార్డులు పొందిన వస్త్రాలను, కళా రూపాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. మరో దాంట్లో అన్ని రకాల చేనేత దుస్తులు విక్రయించేలా నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ పార్కుల్లో

## మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి



(మొదటిపేజీ తరువాయి )

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా ఎంఎస్ఎంఈల అభివృద్ధిని వేగవంతం చేయాలని, ఇందుకు తగిన కార్యాచరణ, స్పష్టమైన భవిష్యత్తు ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని సూచించారు. నూతన పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే విధంగా అధికారుల పని తీరు ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న పారిశ్రామిక ప్రోత్సాహకాలను సమర్ధవంతంగా నూతన పారిశ్రామిక వేత్తలు వినియోగించుకునే విధంగా ఎప్పటికప్పుడు పని చేయాలని, వారికి అవసరమైన చట్టపరమైన అనుమతులను జారీ చేసే విషయంలో జాప్యం చేయరాదని మంత్రి సూచించారు. నూతన పారిశ్రామిక వాడల్లో నిర్మించిన తలపెట్టిన భవనాలు, ఇతర మౌలిక వసతులపై ఈ సమీక్షా సమావేశంలో మంత్రి దిశా నిర్దేశం చేసారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు, అందిస్తున్న ప్రోత్సాహకాలకు అనుగుణంగా మన పారిశ్రామిక విధానం ఉండాలని, ఇందుకోసం అవసరమైన మార్పులు చేర్పులతో వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించాలని మంత్రి కొండపల్లి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్, ఎంఎస్ఎంఈ అభివృద్ధి సంస్థ సీఈఓ విశ్వ మనోహరన్, ఏపీఐఐసి అధికారులు పాల్గొన్నారు.

## ప్రముఖ ఆలయాల్లో భక్తుల భద్రత...

# సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి

(మొదటిపేజీ తరువాయి )

భక్తుల రద్దీకి తగిన విధంగా ఆలయ ప్రాంగణంలో క్యూ లైన్ల నిర్వహణ ఉండాలన్నారు. క్యూ లైన్లపైనా, ఆలయ పరిసరాల్లోనూ సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. భక్తుల రద్దీకి తగిన విధంగా తాత్కాలిక మరుగు దొడ్లు ఏర్పాటు చేయడం, చెత్త పేరుకుపోకుండా పారిశుధ్య నిర్వహణను స్థానిక సంస్థల యంత్రాంగం చేపట్టాలి. భక్తుల రద్దీకి తగిన విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలి. రద్దీ సమయాల్లో ఆయా క్షేత్రాల మీదుగా వెళ్లే జాతీయ రహదారులపై వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ ప్రమాదాలకు తావులేకుండా తగిన చర్యలు తీసుకోవాలి. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో ఆలయాల దగ్గర మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలి" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు.

## మొంథా తుపానులో మున్సిపల్ కమిషనర్

### పీ. హరిబాబు పనితీరును ప్రశంసించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా




**చిలకలూరిపేట నవంబర్ 3 లక్ష్యం న్యూస్**

మొంథా తుపానులో పట్టణ ప్రజలకు అండగా నిలిచిన చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు పనితీరును జిల్లా అధికారులు అభినందించారు. మొంథా తుఫాను సమయంలో అత్యుత్తమ సేవలు అందించిన అధికారులను, సిబ్బందిని సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఘనంగా సత్కరించారు.తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయడం,వార్డులు మరియు కాలనీల్లో మునిసిపల్ సిబ్బందిని వేగంగా పనిచేసేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టడం, అవసరమైన సాయం త్రాగునీరు, విద్యుత్, వైద్య సహాయం తదితరాలను సమయానికి అందించడంలో కమిషనర్ చూపిన కృషిని కలెక్టర్ ప్రశంసించారు.తుఫాన్ తర్వాత పట్టణంలో నీటి నిల్వలు తొలగించడం, మలినాల నివారణ, రోడ్ల పరిశుభ్రత,చెత్త మోటర్ల ద్వారా డ్రైనేజ్ వ్యవస్థను సాధారణ స్థితికి తేవడం వంటి చర్యలను శ్రీహరిబాబు వ్యక్తిగతంగా పర్యవేక్షించినట్లు అధికారులు తెలిపారు.ఈ చొరవ వలన చిలకలూరిపేట నగరంలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా నివారించగలిగామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్లా పి. శ్రీహరి బాబుకు ప్రశంసాపత్రం అందజేసి, భవిష్యత్తులో కూడా పట్టణ అభివృద్ధికి మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెయింట్ కలెక్టర్ జిల్లా ఎస్పీ తదితర అధికారులు పాల్గొన్నారు

## కల్తీమద్యం సూత్రధారులందరినీ

# బయటకు లాగుతాం

(మొదటిపేజీ తరువాయి )

మొలకలచెరువు, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యాన్ని ప్రభుత్వం పైకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. 2006 నుండే జోగి రమేష్, జనార్ధనరావు మద్యం వ్యాపారంలో ఉన్నారు. తొలుత స్వర్ణ బార్ ఏర్పాటు చేసి తర్వాత చెర్రీస్ బార్ అండ్ రెస్టారెంట్‌గా మార్చారు. ఈ నకిలీ మద్యం వ్యాపారంలో జోగి రమేశ్ తమ్ముడు జోగి రాము కూడా బాగస్వామిగా ఉన్నాడు. తర్వాత బాలాజీ బార్ ఏర్పాటు చేసి గుడ్‌విల్‌కి అమ్ముకున్నారు. తర్వాత ఏఎన్ఆర్ బార్‌గా పేరు మార్చి సిండికేట్ నడిపించారు. ఈ వ్యవహారమంతా జనార్ధనరావు సిట్ అధికారులకు వివరించాడు.2019లోనే కల్తీ మద్యం తయారు చేసి ఎన్నికల వరకు నడిపించారు. కూటమి ప్రభుత్వం రాగానే కల్తీని నిలిపివేసి మళ్లీ మొదలు పెట్టినట్లు జనార్ధనరావు తెలిపారు. జోగి రమేశ్ ప్రోద్బలంతోనే నకిలీ మద్యం తయారు చేశామని, దానికి రూ.3 కోట్లు ఇస్తానని జోగి రమేశ్ చెప్పారని జనార్ధనరావు సిట్ విచారణలో చెప్పారు. సెప్టెంబర్ 23న జోగి రమేశ్ ఇంటికి వెళ్లి జనార్ధనరావు కలిసిన మాట వాస్తవం కాదా? 24న జనార్ధనరావు ఆఫ్రికా వెళ్లిన మాట వాస్తవం కాదా? కల్తీ మద్యం కేసులో జనార్ధనరావును అక్టోబర్ 10న అరెస్టు చేయడం జరిగింది. మరి ఆనాడే జనార్ధనరావు జోగి రమేశ్ ప్రోద్బలంతోనే నకిలీ మద్యం తయారు చేశామని చెప్పారు. నిజంగా కక్షతోనే అరెస్టు చేయాలనుకుంటే అప్పుడే జోగి రమేశ్‌ను అరెస్టు చేసేవాళ్లం. కానీ మేము నిజాయితీగా విచారణ చేసి, సాక్ష్యాధారాలన్నీ సేకరించిన తర్వాతే సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కల్తీ మద్యం తయారీ కేసులో జోగి రమేశ్ పేరు ఉంది. అందుకే అరెస్టు చేశారు. తప్పు చేయలేదు అని ధాంభీకాలకు పోతున్న జోగి రమేష్ విచారణకు ఎందుకు సహకరించడం లేదు. విచారణకు సహకరించకుండా దొంగ ప్రమాణాలు చేస్తానని మాట్లాడుతున్నాడు. బీసీలపై ప్రమాణాలు చేస్తానని అంటున్నాడు. ఏం అర్హత ఉందని జోగి రమేశ్ బీసీలపై ప్రమాణం చేస్తున్నాడు? అధికారంలో ఉన్న ఐదేళ్లు బీసీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి వేధించారు. అచ్చెన్నాయుడు, అయన్నపాత్రుడు, యనమల రామకృష్ణుడు సహా నాపై కూడా తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేశారు. రేపల్లెలో అమర్నాథ్ గౌడ్‌ను పెట్రోల్ పోసి అతికిరాతంగా కాల్చి చంపిన రోజు మీకు బీసీలు గుర్తు రాలేదా? తోట చంద్రయ్య అనే కార్యకర్తను నడిరోడ్డుపై పీక కోసి చంపినపుడు బీసీలు గుర్తుకు రాలేదా?గూగుల్ టేక్ అవుట్, బ్యాంక్ లావాదేవీలు, సీసీ ఫుటేజీలు అన్నీ పరిశీలించిన తర్వాతే జోగి రమేష్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. తప్పు చేసి కులాలు, మతాలు, బీసీ వర్గాలని తప్పించుకునే ప్రయత్నం చేయడం నిజంగా దుర్మార్గం. వైసీపీ బ్రతుకే క్రిమినల్ మైండ్. సొంత బాబాయ్‌ను చంపి గొడ్డలి పోటు అంటూ నారాసుర రక్త చరిత్ర అని సాక్షిలో వార్తలు వేశారు. క్రిమినల్ మైండ్ ఉన్నవాళ్లంతా ఒకే చోటకు చేరుతారనడానికి నిదర్శనం వైసీపీ. కోర్టులో నుండి సాక్ష్యాధారాలను ఎత్తుకెళ్లిన కాకాణి గోవర్ధన్ రెడ్డిపై జగన్ రెడ్డి ఏమైనా చర్యలు తీసుకున్నాడా? జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి 27 మంది చనిపోతే కనీసం విచారణ కూడా చేయించలేదు. ఆ బాధితులకు కనీసం ఆర్థిక సాయం కూడా చేయలేదు. విజయవాడలో వైసీపీ చెందిన మాజీ ఎమ్మెల్యే బార్లో కల్తీ మద్యం తాగి 6 గురు చనిపోతే జగన్ రెడ్డి ఏమి యాక్షన్ తీసుకున్నారు? వసీపీ హయాంలో జరిగిన రూ.3500 కోట్ల మద్యం కుంభకోణం సాక్ష్యాలతో సహా బయటపడుతుంటే దాని నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి జగన్ రెడ్డి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు. ఉదయం 4 గంటలకు పోలీసులు వస్తే 3 గంటలపాటు విచారణకు సహకరించకుండా జోగి రమేష్ నానా యాగీ చేశారు. అలాగే హాస్పిటల్‌ను అనుచరులతో ధ్వంసం చేయించారు. విశాఖపట్నంలో వైసీపీ విద్యార్థి విభాగ అధ్యక్షులు కొండా రెడ్డి డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నాడు. ఇవన్నీ కూడా బయటకు రావడంతో ప్రజల దృష్టి మళ్లించడానికి వైసీపీ కుట్రలు చేస్తున్నారు. మా ప్రభుత్వంలో సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన వ్యక్తిని, నకిలీ మద్యంలో ఉన్న జయచంద్రా రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసి కేసులు పెట్టాం. నకిలీ మద్యం విషయంలో నిజాయితీగా విచారణ చేస్తుంటే ఎందుకింత గోల చేస్తున్నారో సమాధానం చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర నిలదీశారు.

## లండన్ లో పారిశ్రామిక దిగ్గజాలతో

# ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

(మొదటిపేజీ తరువాయి )

లండన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి పెట్టుబడులను స్వాగతించేందుకు వరుసగా పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశం అవుతున్నారు. సోమవారం లండన్‌లోని ది లాంగ్లీ, బకింగ్‌హామ్‌షైర్‌లో హిందుజా గ్రూప్ చైర్మన్ అశోక్ హిందుజా, ఆ సంస్థ యూరప్ చైర్మన్ ప్రకాశ్ హిందుజాతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి ముందుగా వారికి వివరించారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హిందూజా గ్రూప్‌తో కీలక ఒప్పందం కుదిరింది. దశలవారీగా ఏపీలో రూ.20 వేల కోట్ల మేర పెట్టుబడులు పెట్టాలని హిందూజా గ్రూప్ నిర్ణయించుకుంది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందంపైనా సంతకాలు చేసింది.

**ప్రధాన ప్రాజెక్టులు :**

విశాఖలోని హిందూజా సంస్థకు ప్రస్తుతమున్న 1,050 మెగావాట్ల థర్మల్ ప్లాంట్‌కు అదనంగా మరో 1,600 మెగావాట్ల వరకు సామర్థ్యాన్ని విస్తరించనుంది. ఒకొక్కటి 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు కొత్త యూనిట్లను స్థాపిస్తుంది. అలాగే రాయలసీమలో భారీ సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తుంది. మరోవైపు ఆధునిక ఎలక్ట్రిక్ బస్సులు, లైట్ కమర్షియల్ వాహనాల తయారీ లక్ష్యంగా కృష్ణా జిల్లా మల్లవల్లిలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ యూనిట్ నెలకొల్పనుంది. వీటితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా %జు౦% ఛార్జింగ్ నెట్‌వర్క్ తీసుకురానుంది. ఇది రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రిక్ మొబిలిటీ హబ్ స్థాపనకు అనంతపురం, కర్నూలు, అమరావతిని హిందుజా పరిశీలించనుంది. ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ హబ్‌గా తీర్చిదిద్దడంలో హిందుజా గ్రూప్ పెట్టుబడులు కీలకం అవుతాయని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో పారిశ్రామిక ప్రగతి కోసం అత్యుత్తమ వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఒప్పందంతో




రాష్ట్రంలో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. హిందుజా గ్రూప్ ప్రతిపాదనలు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా ప్రత్యేకంగా ఫాస్ట్-ట్రాక్ విండో ఏర్పాటు ద్వారా ట్రాక్ చేస్తామని హిందుజా ప్రతినిధులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## ఆంధ్రప్రదేశ్ కి

# పెట్టుబడుల జాతర...

(మొదటిపేజీ తరువాయి )

ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడం అంటే వేగాన్ని, నమ్మకాన్ని, అవకాశాన్ని ఎంచుకోవడమే. తెలుగు వారి ఆత్మగౌరవం పునాదిగా, ప్రపంచ స్థాయి నాయకత్వం కోసం నిర్మించిన వేదిక ఇది" అని మంత్రి లోకేశ్ వివరించారు.సదస్సు ముఖ్యాంశాలు, ప్రముఖుల హాజరుఈ రెండు రోజుల సదస్సులో మొత్తం 48 సెషన్లు జరగనున్నాయి. ఇందులో ఒక ప్లీనరీ, 27 టెక్నికల్ సెషన్లు, 3 స్టాండలోన్ సెషన్లు, 11 రాష్ట్రాలకు సంబంధించిన ప్రత్యేక సెషన్లు ఉంటాయి. జీ20 సభ్య దేశాలతో సహా 45 దేశాల నుంచి 300 మంది విదేశీ ప్రతినిధులు, 72 మంది అంతర్జాతీయ వక్తలు పాల్గొననున్నారు. ఈ సదస్సు ప్రాధాన్యతను తెలియజేస్తూ, కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కీలక మంత్రులు హాజరు కానున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి, సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) డా. జితేంద్ర సింగ్ వంటి ప్రముఖులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు మద్దతు తెలపనున్నారు. అంతేకాకుండా, ఒప్పందాలతో పాటు రాష్ట్రంలో వికేంద్రీకృత అభివృద్ధిని బలపరుస్తూ, 2.5 లక్షల ఉద్యోగాలను సృష్టించే రూ.2.7 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు కూడా చేయనున్నారు.గత 16 నెలల ప్రగతి.. కంపెనీలు ఏపీని ఎందుకు ఎంచుకుంటున్నాయి?గత 16 నెలల్లో తమ ప్రభుత్వం సాధించిన పారిశ్రామిక ప్రగతిని లోకేశ్ ప్రముఖంగా ప్రస్తావించారు. ఆర్సెలర్ మిట్టల్ సంస్థ రూ.1.5 లక్షల కోట్లతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌ను నెలకొల్పేందుకు కేవలం 14 నెలల్లోనే ఫాస్ట్-ట్రాక్ పద్ధతిలో అనుమతులు ఇచ్చామని గుర్తుచేశారు.గూగుల్ సంస్థ విశాఖలో డేటా, ఏఐ హబ్ ఏర్పాటుకు సుమారు రూ.15 బిలియన్ల పెట్టుబడి పెట్టడం, బీపీసీఎల్ రిఫైనరీ విస్తరణకు రూ.1 లక్ష కోట్లు, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ కోసం రూ.1.65 లక్షల కోట్లు కేటాయించడం వంటివి రాష్ట్రంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. దేశంలోని టాప్-10 సోలార్ తయారీదారులలో ఐదు కంపెనీలు తమ కార్యకలాపాల విస్తరణకు ఏపీని ఎంచుకున్నాయని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడం, కేంద్ర ప్రభుత్వంతో నిర్మాణాత్మక భాగస్వామ్యం, సింగిల్ విండో విధానం ద్వారా ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వడం వంటి కారణాల వల్లే కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయని లోకేశ్ విశ్లేషించారు. రాష్ట్రంలో ఉన్న నైపుణ్యం గల యువశక్తి టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలను ఆకర్షిస్తోందని, గ్లోబల్-గ్రేడ్ లాజిస్టిక్స్, నిరంతర విద్యుత్ సరఫరా, కనెక్టివిటీ వంటివి గూగుల్ వంటి టెక్ దిగ్గజాలు ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి కారణమయ్యాయని తెలిపారు.వికేంద్రీకృత అభివృద్ధి.. బహుళ రంగాలపై దృష్టిపునరుత్పాదక ఇంధనం, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, స్టీల్, పోర్టులు, అగ్రి-టెక్, డ్రోన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీస్ వంటి భవిష్యత్ రంగాలలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ వికేంద్రీకృత అభివృద్ధి నమూనా ద్వారా ప్రతి జిల్లా పారిశ్రామిక వృద్ధిలో పాలుపంచుకునేలా, ప్రతి ప్రాంత యువతకు ఉద్యోగ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు చట్టవిరుద్ధం: పండ్ల మనోజ్

**బీసీ సంక్షేమ సంఘం తీవ్ర ఖండన**
**కక్షసాధింపు చర్యల్లో భాగమే: బీసీ నేత జోగి రమేష్ అరెస్టు కక్ష సాధింపు చర్య.**
**డైవర్షన్ రాజకీయాలు: ప్రకృతి వైపరీత్యాలు, తొక్కిసలాట సంఘటనల నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ అరెస్టు.**
**బీసీలను అనగదొక్కే కుట్ర: బీసీ సామాజిక వర్గాన్ని రాజకీయంగా అణగదొక్కేందుకు యత్నం.**



**మాచర్ల రూరల్ (లక్ష్యం న్యూస్)**


రాష్ట్ర మాజీ మంత్రి, బీసీ నేత జోగి రమేష్ అరెస్టు చట్టవిరుద్ధం అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పండ్ల మనోజ్ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే రమేష్‌ను అక్రమంగా అరెస్టు చేసిందని ఆయన ఆరోపించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... కల్తీ మద్యం అక్రమ కేసులో మాజీ మంత్రిని ఉద్దేశపూర్వకంగా ఇరికించారని ఆయన అన్నారు.

**డైవర్షన్ రాజకీయాల్లో భాగమే..**

శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట, మొంథా తుఫాను నేపథ్యంలో రైతులు, ప్రజలు తీవ్రంగా నష్టపోయిన ఘటనల్లో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ రెండు విషయాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే (డైవర్షన్ రాజకీయాలలో భాగంగానే) జోగి రమేష్‌ను అరెస్టు చేశారని ఆయన స్పష్టం చేశారు. తీవ్రంగా ఖండిస్తున్నాం..బీసీ సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి జోగి రమేష్ అక్రమ అరెస్టును బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాష్ట్రంలో బీసీలను రాజకీయంగా అనగదొక్కేందుకే ఈ అరెస్టు జరిగిందని ఎద్దేవా చేశారు. కల్తీ మద్యం కేసులో స్వయంగా జోగి రమేష్ సీబీఐ దర్యాప్తు కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, అది విచారణకు రాకముందే ఆయన్ను అరెస్టు చేయడం అత్యంత దారుణమన్నారు.తక్షణమే జోగి రమేష్‌ను బేషరతుగా విడుదల చేయాలని మనోజ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీలంతా ఏకమై ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని ఆయన హెచ్చరించారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం ,4-11-2025

# అంగరంగ వైభవంగా అన్నవరం శ్రీసత్యదేవుని నౌక విహార మహోత్సవం


**అన్నవరం లక్ష్యం ప్రతినిధి...**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో క్షీరాబ్ధి ద్వాదశి సందర్భంగా పంపా సరోవరం వద్ద శ్రీ స్వామివారి తెప్ప మహోత్సవ కార్యక్రమాన్ని భక్తులకు నయనానందకరంగా అంగరంగ వైభవంగా వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా సరోవరం వద్ద ఉన్న వేదికపై శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వివిధ రకములైన సుగంధ భరిత పుష్పములతో అలంకరించి ఉన్నత ఆసనంపై ఆసీనులు కావించి తులసి దాత్రి పూజను వేద పండితుల వేదమంత్రోచ్చారణ నడుమ మంగళ వాయిద్యాల నడుమ విశేషలు పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను తెప్పపై ఆశీస్సులు గావించి పంపా సరోవరం నందు మూడు మార్లు నౌక విహారం చేయించి అనంతరం కొండ మీదకు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమమునకు ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ, ఆలయ అనువంశిక ధర్మకర్త ఐ.వి రోహిత్, ఆలయ కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావు దంపతులు, ఆలయ ఇతర ఉన్నతాధికారులు పోలీస్, రెవిన్యూ, ఇరిగేషన్,ఫైర్, దేవస్థానం సిబ్బంది భక్తులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ గ్రీవెన్స్ డే లో409 వినతులు

**గుంటూరు, నవంబరు 3లక్ష్యం ప్రతినిధి**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమానికి 409 వినతులు అందాయి. పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్కార్యాలయ ప్రాంగణంలో గల ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సోమవారం నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి తదితరులతో కలసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల సంతృప్తి మేరకు అర్జీల పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ అర్జీని పక్కాగా విచారించాలన్నారు.ఈ సందర్భంగా పలువురు బాధితులు తమ తమ సమస్యలను విన్నవించారు గుంటూరు నగరంలో ఉన్న రత్నాపూర్ కాలనీకి కనీస మౌలిక వసతులు కల్పించాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. చిన్నపాటి వర్షం కురిసినా నివసించే పరిస్థితి లేదని చెప్పారు. తెనాలి మండలం కొలకలూరు గ్రామంలో సర్వే నెం. 608లో ప్రభుత్వ భూమిలో మేజరు చెరువు ఉందని, ఈ చెరువుకు ప్రతి సంవత్సరం బహిరంగ వేలం పాట నిర్వహించాలని, పంచాయతీ ఆదాయం పెంచడమే కాకుండా ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన గంపల నాగరాజు అర్జీని సమర్పించారు.పెదనందిపాడు మండలం గొరిజవోలుగుంట పాలెం గ్రామంలో 428/ఏ సర్వే నంబరులో 0.68 సెంట్ల భూమిని సర్వే చేసి అడంగల్



లో నమోదు చేయాలని, దీర్ఘకాలంగా అర్జీలు సమర్పిస్తున్నా పరిష్కారం చేయడం లేదని పత్తిపాడు గ్రామానికి చెందిన షేక్ ముక్తు సాహెబ్ కోరారు. రెవెన్యూ రికార్డు 1బి ఆడంగల్ లో అదే సర్వే నెంబర్ లో వేరే వారి పేరు ఉందని, సర్వే చేయడం కుదరదని తహసిల్దార్ కార్యాలయం అధికారులు తెలియజేసి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. దస్తావేజులు, పాసు పుస్తకములు నా పేరు మీద ఉన్నాయని న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ అందించారు.
నాకు షుగర్ వ్యాధి వల్ల 2023 సంవత్సరంలో ఒక కాలు తొలగించారని, సదరం సర్టిఫికెట్ తీసుకొని దివ్యాంగుల పెన్షన్ కోసం 2024లో వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసి ఉన్నానని, ఇప్పటి వరకు నాకు పెన్షన్ మంజూరు కాలేదని గుంటూరు ఆదర్శనగర్ కు చెందిన సానికొమ్ము కొండారెడ్డి కోరారు. జీవనోపాధికి తీవ్ర ఇబ్బందిగా ఉందని, పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. నాకు 75 సంవత్సరాలు, బ్రహ్మానందపురంలో ఉన్న రెండు సెంట్లు స్థలంలో కొంత భాగంలో ఇల్లు నిర్మించుకొని కొడుకుతో కలిసి ఉంటున్నానని, అయితే కొడుకు కోడలు నన్ను సరిగా పట్టించుకోవడంతో కుమార్తె వద్ద ఉంటున్నానని మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి బ్రహ్మానందపురంలో నివసిస్తున్న సిరిపల్లె అంకమ్మ తెలిపారు. నా కుమారుడు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇటీవల సంభవించిన తుఫాను, వరదల కారణంగా జిల్లా వ్యాపితంగా వేలాది ఎకరాలలో వరి, ప్రత్తి, మిర్చి, ఇతర ఉద్యాన పంటలు దెబ్బ తిన్నాయని, రైతాంగం దిక్కుతోచని స్థితిలో వున్నారని, దీనికి తోడు నల్లమడ డ్రైన్ పొంగి, కట్టతెగి పెదనందిపాడు, ప్రత్తిపాడు, కాకుమాను మండలాలలో వేలాది ఎకరాల పంటలు దెబ్బతిన్నాయని రైతు, కౌలు రైతుల సంఘం అర్జీని సమర్పించింది. గతంలో వరి రెండు సార్లు ఎదపెట్టారు. ఇప్పటికే కౌలుకాక వరికి 25వేలు, ప్రత్తికి 30వేలు, మిర్చికి షుమారు 40వేలు ఖర్చు చేశారు. ఈ స్థితిలో నష్టపోయిన రైతులు, కౌలు రైతులు, నష్టపరిహారం, అన్నదాత సుఖీభవ కౌలురైతులకు వర్తింప చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ అందించారు.

# బాధితులతో క్రిక్కిరిసిన కలెక్టరేట్ గ్రీవెన్స్ డే

## - బాధితులతో క్రిక్కిరిసిన కలెక్టరేట్ గ్రీవెన్స్ డే

**గుంటూరు నవంబర్ 3 లక్ష్యం ప్రతినిధి**
గత సోమవారం పెను తుఫానుతో రద్దయిన కలెక్టరేట్ గ్రీవెన్స్ డే, ఈ సోమవారం శంకరం హాల్లో సాగింది .కలెక్టర్ అన్సారియ, జాయింట్ కలెక్టర్ శ్రీ వాస్తవ, డిఆర్ఓ ఖాజావలి హాజరై ప్రజా వెనతులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు తమ తమ సమస్యలను విన్నవించారు. ముఖ్యంగా ,కర్లపాలెం మండలం జడ్పీ స్కూల్లో ఫిజికల్ డైరెక్టర్ గోపి,తమ పిల్లలనుండి లక్షలాది రూపాయలు స్పోర్ట్స్ కోసం వసూలు చేసి, చివరికి సర్టిఫికెట్లు ఇవ్వకుండా, తమపిల్లలకుమరోచోట అవకాశాలు లేకుండా, మోసగించాడని ,విద్యార్థుల తల్లిదండ్రులు హాఫీజ్ ,బి శ్రీనివాసరావు తదితరులు వాపోయారు .సోమవారం కలెక్టరేట్లో కలెక్టర్ అన్సారియా కు వినతి పత్రం అందించారు. తమను మోసగించిన ఫిజికల్ డైరెక్టర్ గోపి పై విచారణ ఆరంభించినప్పటికీ, పూర్తిస్థాయిలో చేయడం లేదని,



ఈప్పటికైనా అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమ బిడ్డలకు న్యాయం చేయాలని హాఫీజ్ ,బి శ్రీనివాసరావు ముక్తకంఠంతో అభ్యర్థించారు .తమకు సుమారు లక్షలాది రూపాయలను స్పోర్ట్స్ ప్రోగ్రామ్స్ కోసం వసూలు చేశారని ,అప్పులు తెచ్చి కట్టామని ,అయినప్పటికీ కూడా తమకు తమ బిడ్డలకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇతర కళాశాలలో సీట్లు రాకుండా తీవ్రఅన్యాయం చేశాడన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకొని న్యాయం చేయాలని హాఫీజ్, శ్రీనివాసరావు అభ్యర్థించారు.అలాగే నగరంలోని నల్లచెరువు మూడు మూడు బొమ్మల సెంటర్ వద్ద ,దేరాలేసుకుని భిక్షాటనతో బ్రతుకుతున్న సుమారు 15 చెంచు కుటుంబాలకు, కూడు ,గూడు ,ఉపాధి కల్పించాలని బహుజన మహాసభ అధ్యక్షులు భగత్ సింగ్, బిసి ,రజక సంఘం నేత జూపూడి శ్రీనివాసరావు కోరారు. చెంచు కుటుంబీకులతో కలిసి జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందించారు .ఈ సందర్భంగా భగత్ సింగ్, జూపూడి మాట్లాడారు .సుమారు 30 ఏళ్ల నుండి నల్లచెరువు మూడు బొమ్మలు సెంటర్ సమీపంలోని ఖాళీ స్థలాల్లో, డేరా లు వేసుకొనిభిక్షాటనతో బ్రతుకు వెళ్ళదీస్తూ ,దుర్భర జీవితం అనుభవిస్తున్న చెంచు కుటుంబీకులకు, ఇళ్ల స్థలాలు, ఇల్లు ,ఉపాధి ,విద్య, వైద్యం కల్పించి ఆదుకోవాలని కలెక్టర్ ను కోరారు.



# ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే బండ్లు సీజ్: కమిషనర్ వేణుబాబు

## - మాచర్లలో ఆకస్మిక తనిఖీలు, వ్యాపారులకు గట్టి హెచ్చరిక

**మాచర్ల: (లక్ష్యం న్యూస్)**
పట్టణంలోని ప్రధాన రహదారులపై తోపుడు బండ్లు (పండ్ల బండ్లు) ఏర్పాటు చేసి, వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే బండ్లను సీజ్ చేస్తామని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు సోమవారం హెచ్చరించారు.కమిషనర్ వేణుబాబు పట్టణంలో పర్యటించారు. అంబేద్కర్ సెంటర్, మార్కెట్



సెంటర్, బస్టాండ్ సెంటర్ వంటి అత్యంత రద్దీ ప్రాంతాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లపైకి వచ్చి వాహనాలకు అడ్డంగా ఉన్న పలు తోపుడు బండ్లను ఆయన గుర్తించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోపుడు బండ్ల వ్యాపారులు రోడ్లపైకి వచ్చి ట్రాఫిక్ కు ఆటంకం కలిగించడం ఎంతమాత్రం సరికాదు. దీనివల్ల నిత్యం ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే తోపుడు బండ్ల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటాం. జరిమానా విధించడంతో పాటు, బండ్లను సీజ్ చేయడానికి కూడా వెనుకాడం," అని ఆయన గట్టిగా హెచ్చరించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా ఉండేందుకు సహకరించాలని ఆయన తోపుడు బండ్ల యజమానులకు విజ్ఞప్తి చేశారు.

# మంగళగిరిలో తెనాలి రోడ్డును 60 అడుగులకు విస్తరించడాన్ని ఆపాలి



**గుంటూరు నవంబర్ 3 లక్ష్యం ప్రతినిధి**
మంగళగిరిలో ,తెనాలి రోడ్డును 20 అడుగుల నుండి 60 అడుగులకు విస్తరించాలన్న ఆలోచనను నగరపాలక సంస్థ యాజమాన్యం విరమించుకోవాలని స్థానిక బాధితులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ డే వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు .అనంతరం కలెక్టర్ అన్సారియాకు వినతిపత్రం అందించారు .ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. గత 40 ఏళ్ల నుంచి తాము మంగళగిరిలోని ,తెనాలి రోడ్ లో నివసిస్తున్నామన్నారు. అయితే, ఇటీవల నగరపాలక సంస్థ 20 అడుగుల రోడ్డును 60 అడుగులకు విస్తరించాలని నిర్ణయించి కసరత్తు ప్రారంభించింది అన్నారు .సుమారు 115 కుటుంబాలకుతమ దుకాణాలు ,గృహాలతో పాటు పూర్తిగా కోల్పోయే పరిస్థితి వచ్చిందని వాపోయారు. తోలుత 40 అడుగులకు విస్తరించాలంటే తాము ఆమోదించమన్నారు. అయితే ఇప్పుడు 60 అడుగులకు విస్తరించాలని నిర్ణయించుకున్నారన్నారు. తమ అనుమతి లేకుండా చేపట్టే ఈవిస్తరణను వెంటనే ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరామన్నారు. రోడ్డు విస్తరణను పై తమ బాధను తెలియజేసేందుకు స్థానిక ఎమ్మెల్యే ,మంత్రి అయిన లోకేష్ ను కలవడానికి వెళ్తే అపాయింట్మెంట్ ఇవ్వలేదని, నగరపాలక సంస్థ అధికారులకు ఫిర్యాదు చేసిన ,పట్టించుకోవడం లేదని మంగళగిరిలోని తెనాలి రోడ్డు వాస్తవ్యులు వాపోయారు. ముస్లిం, చేనేత వర్గాలుఎక్కువగా నివసించే ఈ ప్రాంతంలో 60 అడుగుల రోడ్డు అవసరం లేదని అన్నారు. తాము వీధిన పడకుండా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

## టీమిండియా మహిళ క్రికెట్ జట్టు

# సరికొత్తచరిత్ర సృష్టించింది

## - ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్

## - భవిష్యత్తు క్రీడాకారులకు టీమిండియా విజయం స్ఫూర్తి



**విజయవాడ : లక్ష్యం ప్రతినిధి...**
ఐసిసి వుమెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ 2025 ఫైనల్ మ్యాచ్ లో ప్రపంచ ఛాంపియన్ గా నిలిచిన భారత మహిళ క్రికెట్ జట్టుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరుపున భారత మహిళ క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు.
టీమిండియా మహిళ క్రికెట్ జట్టు విశ్వవిజేతగా గెలిచి ఇండియన్ క్రికెట్ హిస్టరీలో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఫైనల్ మ్యాచ్ లో సమిష్టి ప్రదర్శనతో టీమిండియా వుమెన్స్ టీమ్ అద్భుతంగా రాణించింది. ఒక కలగా మిగిలిపోయిన వుమెన్స్ వరల్డ్ కప్ ను సాధించి భవిష్యత్తు క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచారు. క్రీడా రంగంలో మహిళల ప్రతిభ ప్రపంచానికి చాటి చెప్పిన ఈ విజయం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కి చెందిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శ్రీచరణి ప్రత్యేక అభినందనలు. రాష్ట్రం నుంచి భారత మహిళల క్రికెట్ టీమ్ తరుపున ప్రపంచ కప్ లో ఆడిన తొలి మహిళ క్రికెట్ ప్లేయర్ గా శ్రీచరణి చరిత్రలో స్థానం దక్కించుకుంది అని పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా టీమిండియా వుమెన్స్ క్రికెట్ టీమ్ సమిష్టి ప్రదర్శనతో రాణించి మరెన్నో విజయాలు కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.

## వరదల్లో నష్టపోయిన కౌలు రైతులకు

# నష్టపరిహారం ఇవ్వాలి.




**గుంటూరు నవంబర్ 3 లక్ష్యం ప్రతినిధి**
ఇటీవల వరదల్లో పంట నష్టపోయిన కౌలు రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని, అన్నదాత సఖీభవ కౌలురైతులకు కూడా వర్తింప చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు కోరారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ 75% భూమిని కౌలురైతులే సాగుచుస్తున్నారని, పంట నష్టపరిహారం కౌలురైతులకే ఇవ్వాలని కోరారు. యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులిచ్చి పంట ఋణాలు మంజూరు చేయాలని కోరారు. ఇటీవల సంభవించిన తుఫానుకు రైతులు సర్వస్వం కోల్పోయారని వరికి 20వేలు, మిర్చికి 30వేలు, ప్రత్తికి 25వేలు ఎకరాకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. గుంటూరు ఛానల్ పోడిగింపు భూసేకరణకు 120 కోట్లు ఒకేసారి కేటాయించి పనులు ప్రారంభించాలని, నల్లమడ ఆధునీకరణకునిధులుకేటాయించాలని కోరారు. వరదలకు, తుఫానుకు జిల్లాలో రోడ్లు అస్తవ్యస్థంగా వున్నాయని, డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిన్నదని, వెంటనే నిధులు కేటాయించి రిపేర్లు చేయించాలని, నల్లమడ, గుంటూరు ఛానల్‌కు పడిన గండ్లను యుద్ధప్రాతిపదికన రిపేర్లు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌలురైతుసంఘంజిల్లాఅధ్యక్షకార్యదర్శులు బి.రామకృష్ణ, నాగమల్లేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం ఈమని అప్పారావు, నాయకులు డి.రమేష్, దుర్గారావు, నీలాంబరం తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతుల సమస్యలపై

## గుంటూరులో రౌండ్ టేబుల్ సమావేశం




**గుంటూరు నవంబర్ 3 లక్ష్యం ప్రతినిధి** గుంటూరు మల్లయ్య లింగం భవన్‌లో కౌలు రైతుల జీవితాల్లో నెలకొన్న తీవ్రమైన సమస్యలను చర్చిస్తూ విస్తృత రౌండ్ టేబుల్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వి. జగన్నాథం అధ్యక్షత వహించారు. కౌలు రైతుల భవిష్యత్తు, వారి హక్కులు, రుణభారం, పంట నష్టాలు, గుర్తింపు లోపాలు వంటి అంశాలపై విశ్లేషణాత్మక చర్చ జరిగింది. ఉన్నత స్థాయి రాజకీయ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, వర్గాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సమావేశంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జమలయ్య మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ, కౌలు రైతులు వ్యవసాయ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి ప్రభుత్వ పథకాలు సరిగా చేరడంలేదని పేర్కొన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహించినట్లు విమర్శించారు. రుణ సౌకర్యాలు, పంట భీమా, గిట్టుబాటు ధర, ఇన్‌పుట్ సబ్సిడీలు, నష్టపరిహారం వంటి అంశాలను ప్రభుత్వం ప్రాధాన్యంగా చూడాలని డిమాండ్ చేశారు. కౌలు చట్టాన్ని అమలు చేయడానికి ఆర్డినెన్స్ తెచ్చేందుకు కూడా ప్రభుత్వం వెనుకాడకూడదని సూచించారు.అదేవిధంగా, అధిక కౌలు రేట్లు, ప్రైవేట్ రుణదారుల యొక్క భారీ వడ్డీ భారం, 90 శాతం కౌలు ఒప్పందాలు నోటిపత్రం ఆధారంగా జరగడం వంటి వాస్తవాలను నాయకులు ప్రస్తావించారు. భూయజమానుల పేర్లపై ఉన్న రుణాలు కారణంగా కౌలు రైతులకు బ్యాంకుల నుండి రుణాలు రాకపోవడం ఒక ప్రధాన సమస్యగా గుర్తించారు. కౌలు రైతుల జీవనం క్షీణిస్తుండగా ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడం ఆగ్రహాస్పదమని వ్యాఖ్యానించారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులుస్వీకరణ

**గుంటూరు నవంబర్ 3 లక్ష్యం ప్రతినిధి**
పోలీసు ఉన్నతధికారులుపోలీస్ కార్యాలయం ప్రజా సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న పోలీసు ఉన్నత అధికారులు

# చిల్లర రాజకీయాలు మానుకో



- అబద్ధపు ఆరోపణలతో పబ్బం గడుపుకుంటూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్న అరవింద బాబు
- కాటికాపరి ఎఫ్రాన్ హత్య కేసులో ముద్దాయి నాగరాజు అనే వ్యక్తిని పోలీసులు కోర్టులో హాజరు పరచటం తో అరవింద బాబు మా మీద చేసిన ఆరోపణలు అవాస్తవాలని తేలిపోయాయి
- హత్య రాజకీయాలతో రాజకీయాల్లో మనుగడ సాగించాల్సిన అవసరం నాకు లేదు
- అరవింద బాబు చెప్పే మాటలు ప్రజలు ఎవరూ నమ్మవద్దు

పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట నవంబర్ 03 (లక్ష్యం న్యూస్)::** స్థానిక గుంటూరు రోడ్డు లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత నెల 17 తారీఖున జరిగిన కాటికాపరి ఎఫ్రాన్ హత్య కేసులో 17 రోజులు పోలీసులు క్షుణంగా దర్యాప్తు చేసి ఇతనిని నాగరాజు అనే వ్యక్తి హత్య చేశాడని సాక్షా ధారాలతో సహా, వీడియోలతో కలిపి కోర్టుకు నిన్న హాజరు పరచడం, అతనికి రిమాండ్ విధించడం జరిగిందనీ, పోలీసు వారు దర్యాప్తులో ఈ నాగరాజు అనే వ్యక్తి ఒక్కడే ఈ హత్య చేశాడని, ఇందులో ఎవరి ప్రమేయం లేదనీ, హతుడు ఎఫ్రాన్ వద్ద ఈ నాగరాజు అనే వ్యక్తి సహాయకుడిగా పని చేస్తున్నాడని, ఇతనికి డబ్బులు ఇవ్వకుండా చిత్రహింసలు పెడుతున్నాడని, ఇతనికి సంబంధించిన వీడియోలు కూడా తీసి ఇబ్బంది పెడుతున్నాడని, ఎఫ్రాన్ తనను సహాయకుడిగా కాకుండా పనివాడిగా ట్రీట్ చేస్తున్నాడని చెప్పడం జరిగిందని ,దీనికి సంబంధించిన వీడియోలు కూడా పోలీసులు తీసుకొని పోలీసులు భద్రపరచడం జరిగిందని, రిమాండ్ రిపోర్టులో ఈ హత్యకు గల కారణాలను పోలీసులు క్లియర్గా పేర్కొన్నారని, దీనితో అరవింద బాబు అబద్దాల అరవింద బాబు అని మరోసారి నిరూపించుకున్నాడని , తమకు ఏమాత్రం ప్రమేయం లేని హత్య కేసుల్లో కూడా వైసీపీ చెందిన వారి మీద ముఖ్యంగా వ్యక్తిగత కక్షలు దృష్టిలో పెట్టుకొని క్రిస్టియన్ పాలెం నకు చెందిన ఖాదర్ అనే యువకుడి మీద నెట్టి, వారి వెనుక నేనున్నానని ఆరోపిస్తూ,వ్యక్తిగతకు దూషణలతో మా మీద దుష్ప్రచారం చేయడం, గుడ్డ కాల్చి నెత్తినవేయటం అరవింద్ బాబు కు పరిపాటిగా మారిందని, ఈ హత్య కేసును మా మీద రుద్దాలని అరవింద బాబు ఇన్చార్జి మంత్రి ని కలవడం జరిగిందని, అదేవిధంగా ఐజి ని ,ఎస్పీ ని కూడా కలిసి ఒత్తిడి చేశాడని ,ప్రస్తుతం వాస్తవాలు బయటికి వచ్చాయని, పోలీసులు 17 రోజులు పూర్తిగా ఇన్వెస్టిగేషన్ చేశారనీ, అనుమానితులు మరియు సాక్షుల వద్ద పూర్తి కాల్ డేటా తీసుకొని పక్కాగా విచారణ చేసి సాక్షాదారాలతో మరియు వీడియోలతో సహా కోర్టుకు ప్రొడ్యూస్ చేశారని, అరవింద్ బాబు నువ్వు ఎందుకు అనవసరంగా పరువు తీసుకుంటున్నావని, ఎందుకు వ్యక్తిగత దూషణలు చేస్తున్నావని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇబ్రహీం మరియు బాలకోటి రెడ్డి హత్యలు కూడామా మీద రుద్దడానికి ప్రయత్నించినవే తప్ప ఇందులో ఎటువంటి వాస్తవాలు లేవన్నారు.అరవింద బాబు అబద్దపు ఆరోపణలతో పబ్బం గడుపుకుంటూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని ,కార్తీకమాసం నాడు గుడి దగ్గర కూడా హత్యల గురించి మాట్లాడి దిగజారి పోతున్నాడని ఈ సందర్భంగా తెలియజేశారు. నరసరావుపేట ప్రజలు ఇతన్ని ఇతని వ్యక్తిత్వాన్ని గమనించాలని, ఇటువంటి చీప్ క్వాలిటీ రాజకీయాలు చేసే వ్యక్తి రాజకీయాలకు పనికిరాడని ,ఈ విధంగా అబద్ధాలతో ఎన్ని రోజులు రాజకీయాల్లో మనుగడ కూడా సాగిస్తావని ప్రశ్నించారు. రాజకీయాలు విలువలతో చేయాలని ,పది మందికి ఆదర్శంగా నిలబడాలని హితవు పలికారు. చిల్లర రాజకీయాలు ఇకనైనా మానుకొని ఆదర్శవంతంగా రాజకీయాలు చేయాలని అరవింద బాబుకు హిత బోధ చేశారు .హత్య రాజకీయాలతో మాకు అవసరం లేదని, హత్యలు చేసి రాజకీయాలు చేయవలసిన అవసరం మాకు లేదని ప్రజలకు తెలియజేస్తూ, అరవిందబాబు మాటలు ప్రజలు ఎవరు నమ్మవద్దని ,ఈ సందర్భంగా మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశారు.

# శివయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి:అన్నం సతీష్ ప్రభాకర్





**బాపట్ల నవంబర్03(లక్ష్యంన్యూస్)** పరమశివుడు ఆశీస్సులు అందరి పై ఉండాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. బాపట్ల పట్టణంలోని ఎస్ ఎన్ పి అగ్రహారంలో ఉన్న శ్రీ గంగా పార్వతీ వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా అన్నం సతీష్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు.స్వామి వారికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానం కమిటీ సభ్యులు భక్తుల సహాయ సహకారాలతో దేవస్థానం 100 సంవత్సరాల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారన్నారు. స్వామివారి సేవలో తన వంతు సేవా అందించడానికి ఐదు రోజులపాటు జరిగే పూజా కార్యక్రమాలకు వచ్చే భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని ఆ శివయ్య ఆశీస్సులతో సేవ చేసుకునే అదృష్టం వచ్చిందన్నారు. ఈ ఐదు రోజులు పాటు జరిగే కార్యక్రమాలు ఎంతో విజయవంతం కావాలని భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు సేకరించాలని ఆయన కోరారు. ఈ పూజా కార్యక్రమాలకు పీఠాధిపతులు, వివిధ ప్రముఖులు హాజరవుతున్నారని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా కమిటీ సభ్యులు పర్యవేక్షణ చేయాలని చెప్పారు.పోలీసులు, ఫైర్,విద్యుత్ శాఖ అధికారుల సూచనలు పాటించాలని కమిటీ సభ్యులకు వివరించారు.

# విశ్వవిజేతగా మహిళా క్రికెట్ జట్టు నిలబడటంతో బాబా సాహెబ్ అంబేద్కర్ మరియు జ్యోతిరాభాయి పూలేల కలలు సాకారం..... రాష్ట్ర మాజీ సైనిక సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు

**బాపట్లనవంబర్ 03(లక్ష్యంన్యూస్)** ప్రపంచ చరిత్రను తిరగరాసే విధంగా భారతీయ మహిళా క్రికెట్ జట్టు %×జజ% 2025 లో విశ్వవిజేతగా నిలబడటం సంతోషదాయకమే కాకుండా ప్రతి భారతీయునికి గర్వ కారణం అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. భారతదేశ మహిళా జట్టు ప్రపంచ ఛాంపియన్ గా విజయం సాధించటంతో మహిళలకు సమాన హక్కులు కల్పించాలని మహిళా సాధికారతే ధ్యేయంగా పోరాడిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, జ్యోతిరాభాయి పూలే మరియు సావిత్రీబాయి పూలే ల కలలు సాకారం అయినట్లేనని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అభిప్రాయపడ్డారు. విశ్వవిజేతగా విజయం సాధించి, భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటిన భారతదేశ మహిళా క్రికెట్ జట్టు క్రీడాకారిణిలకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘంతరపున రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర హృదయ పూర్వక అభినందనలు తెలియ జేశారు.దేశ గౌరవ మర్యాదలను దృష్టిలో పెట్టుకొని, ప్రతిభ కలిగిన క్రీడాకారిణులను ప్రపంచ ఛాంపియన్ షిప్ కు ఎన్నిక చేసిన సెలెక్షన్ కమిటీ కి అదేవిధంగా మహిళలకు కూడా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ నేడు విశ్వవిజేతగా నిలబడే విధంగా ప్రోత్సహించిన కేంద్ర ప్రభుత్వానికి మరియు భారతదేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీకు కూడా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర ధన్యవాదాలు తెలిపారు.



# ప్రజా సమస్య ఆర్జీలను తక్షణమే పరిష్కారం చేయండి

## జిల్లా సహాయ కార్యదర్శి కసా రాంబాబు

**నరసరావుపేట నవంబర్ 03 (లక్ష్యం న్యూస్)::** పల్నాడు జిల్లా నర్సరావుపేట కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు వివిధ ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని పెండింగ్లో ఉన్నటువంటి ఆర్జీలను తక్షణ మే పుష్కరించాలని జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లాకి ఆర్జి సమర్పించటం జరిగిందని కసా రాంబాబు తెలిపారు అనంతరం మాట్లాడుతూ రోంపిచెర్ల మండల పరిధిలోని మాచవరంనుండి దాసరి పాలెం (బెహవరిపాలెం) వరకు ఉన్న రహదారిలో వాగుపై నిర్మించిన బ్రిడ్జి తక్కువ ఎత్తులో ఉండుట వలన వర్షాకాలంలో నీరు పొంగిపోవుచు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుచున్నది. ముఖ్యంగా విప్పర్ల రెడ్డి పాలెం వద్ద ఉన్న ఏపీ మోడల్ స్కూల్ మరియు జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో చదువుచున్న విద్యార్థులు ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాక, స్థానిక



ప్రజలకూ రాకపోకలలో ఆటంకం ఏర్పడి, అత్యవసర పరిస్థితుల్లో (ఆసుపత్రులు, అత్యవసర సేవలు) మరింత కష్టాలు ఏర్పడుతున్నాయి. ఈ సమస్యపై ఇంతకు ముందు ఎన్నో సార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదు. అందువలన, కలెక్టర్ ఈ విషయాన్ని దయచేసి పరిశీలించి, వాగుపై ఉన్న బ్రిడ్జి ఎత్తును పెంచి పునర్నిర్మాణం చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రజలు మరియు విద్యార్థులు నిర్బాధంగా ప్రయాణించేలా చేయవలసిందిగా కోరారు అదేవిధంగా లలితా నగర్ లో కొన్ని సంవత్సరాలుగా సైడ్ కాలువలు మౌలిక వసతులు లేక ప్రజలు నాన్న ఇబ్బందులు పడుతున్నారని తుఫాన్ వల్ల పట్టణంలో వివిధ రోడ్ల మొత్తం నాశనం అయ్యాయని అధికారులు వెంటనే సర్వ తీసుకొని పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ మండల కార్యదర్శి అంజిరెడ్డి, సిపిఐ నాయకులు కోయిల్ శ్రీను, చిట్యాల శ్రీనివాస రెడ్డి, బాలకృష్ణ, అన్నమయ్య, మహమ్మద్, ఆదంబి, తదితరులు పాల్గొన్నారు

# మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థిని సత్కరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, నవంబర్ 3, (లక్ష్యం న్యూస్):** నందిగామ పట్టణంలోని కాకాని నగర్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో సోమవారం నాడు ఓ గౌరవప్రదమైన కార్యక్రమం జరిగింది. చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థి వల్లపు అరవింద్ నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న మాక్ అసెంబ్లీలో పాల్గొనుటకు ఎంపిక కావడం గర్వకారణమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా కూటమినేతలతో కలిసి అరవింద్ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. "ఇది మీ ప్రతిభకు గుర్తింపు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను" అని ఆమె అభినందనలు తెలిపారు.అరవింద్కి ఈ అవకాశాన్ని అందించిన ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం విద్యార్థులలో ప్రజాస్వామ్యంపై అవగాహన పెంపొందించేందుకు ప్రేరణగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.



# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం.



విద్యార్థులకు సాయం అందిస్తున్న దాతలు.

**కర్లపాలెం నవంబర్ 3 లక్ష్యం న్యూస్.** ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాలంటే దాతలు ముందుకు రావాలని అప్పుడే ప్రభుత్వ పాఠశాలలో ఎంతో అభివృద్ధి చెందుతాయి అని నర్రావారిపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాంచారయ్య విజ్ఞప్తి చేశారు. స్థానిక నర్రావారిపాలెం పాఠశాలలో భారత సైన్యంలో ఉద్యోగం చేస్తున్న మరక మాధవ గోపి ప్రసన్నల కుమారుడు ప్రియాంష్ సాయి కృష్ణ జన్మదిన సందర్భంగా పాఠశాలలోనీ విద్యార్థులందరికీ నూతన వస్త్రాలను అందజేసి మధ్యాహ్నం భోజనాన్ని వారికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు నాంచారయ్య మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు బట్టలు భోజనం అందజేసిన మాధవ గోపి ప్రసన్న దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే విధంగా దాతలు మరింతగా ముందుకు వచ్చి పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరక గోవిందరాజు విద్య కమిటీ చైర్మన్ గుణ్ణం పేర్లయ్యా,మరక ఆదిలక్ష్మి, కట్టావాద ఉపాధ్యాయులు నాగ మురళి, నంగు వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెరుకుపల్లి మండలం లో తుఫాను సాయం



**చెరుకుపల్లి నవంబర్ 3 ( లక్ష్యం న్యూస్):-** రెవిన్యూ రిజిస్ట్రేషన్ %డ% స్టాంప్ శాఖ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ ఆదేశానుసారం అనగాని శివప్రసాద్ ఆధ్వర్యంలో బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు పిట్టు శ్రీనివాస రెడ్డి సారథ్యంలో రాంబోట్లవారి పాలెం గ్రామంలో తుఫాను పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న బాధితులకు ప్రభుత్వం అందించే తుఫాను నష్ట సహాయం మరియు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పిట్ల రాఘవారెడ్డి %జుశ వీూజ% పిట్టు సాంబి రెడ్డి జన్నిపూర్ణ కూమార్ అలుమోలు చిరంజీవి రెడ్డి పిట్ల బ్రమ్మరెడ్డి సాయి స్వామి,పిట్టు జనార్దన్ రెడ్డి పేరుయిన నర్సింహా మూర్తి రెడ్డి పగడం సుబ్బారెడ్డి మిండాల కోటేశ్వరరావు అలుమోలు గోపి ప్రసాద్ రెడ్డి పిట్టు శివ చంద్ర శేఖర్ రెడ్డి మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా వినుతులు స్వీకరించిన జిల్లా పోలీసు ఉన్నతాధికారులు



**గుంటూరు నవంబర్ 3 లక్ష్యం ప్రతినిధి** జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఆయా కేసుల్లో వారికి జరిగిన అన్యాయాన్ని ఆరా తీశారు. విచారించి న్యాయం చేయాల్సిందిగా సంబంధిత పోలీస్ స్టేషన్లో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పలువురు బాధితులు, తమ తమ సమస్యలను విన్నవించారు. యడ్లపాడు లో50 లక్షలు పెట్టి రెండున్నర ఎకరాలు పొలం కొనుగోలు చేస్తే డబల్ రిజిస్ట్రేషన్ అంటూ మోసగించారని వెంకట రామారావు అనే బాధితుడు వాపోయాడు. న్యాయం చేయాలని ఎస్పీని అభ్యర్థించారు .అలాగే పెదపరిమికి చెందిన మల్లేశ్వరరావు అనే వ్యక్తి తన మేనత్త పొలాన్ని 2017 నుంచి సాగు చేస్తున్నానని దానిపై తనకే హక్కు ఉందని వీలునామా కూడా ఆమె రాసి ఇచ్చిందని అన్నారు .అయితే దూరపు బంధువైన హనుమంతు రావు అనే వ్యక్తి, ఆమె చేత రేషన్ కార్డు ఇప్పిస్తానని ,పొలం వేరొకరికి అమ్మి అగ్రిమెంట్తో మోసగించాడన్నారు. దాంతో కొనుగోలుదారులు ఈ పొలం తమదంటూ తాను కవులు చేస్తున్న పొలం దున్నివేశారని, న్యాయం చేయాలని ఎస్పీని కోరారు. అలాగే బుజ్జి అనే మహిళ ఫిరంగిపురం నుండి తాను వచ్చానని ,తన కోడలు చేత, హోటల్ యజమాని అయిన ఒక మహిళ వ్యభిచారం చేయిస్తూ, బయట ఎక్కడో దాచిపెట్టిందని ,తన కొడుకు అది భరించలేక ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతున్నాడని ,ఎస్పీ గారు జోక్యం చేసుకొని తన కోడలు తన వద్దకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వ్యభిచారం చేయిస్తున్న హోటల్ యజమాని అయిన మహిళపై చర్యలు తీసుకోవాలని బుజ్జి కోరారు.

## నందిగామలో 37 మంది లబ్ధిదారులకు
# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ





**నందిగామ, నవంబర్ 3, (లక్ష్యం న్యూస్):** నందిగామ పట్టణం కాకాని నగర్‌లో సోమవారం నాడు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తమ కార్యాలయంలో కూటమినేతల సమక్షంలో మొత్తం 37 మంది లబ్ధిదారులకు రూ. 24 లక్షల 17 వేల 420 రూపాయల చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ "ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించి సీఎంచంద్రబాబు అందిస్తున్న సహాయనిధి అనేక కుటుంబాలకు బలమైన అండగా నిలుస్తోంది. సీఎం సహాయనిధి ద్వారా అందే ఈ ఆర్థిక సాయం ప్రజలకు జీవనాధారంగా మారుతోంది. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షానే ఉందని" పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమినేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే సౌమ్య కి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ ఆర్థిక సాయం తమ కుటుంబాలకు ఎంతో దోహదం చేసిందని తెలిపారు.

# కాకాని శివాలయంలో భక్తుల సందండి





**పెదకాకాని, నవంబర్ 3. లక్ష్యం న్యూస్:** కార్తీకమాసము 2వ సోమవారము పుష్కరించుకొని పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద కార్తీక పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు చేసి శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమ్మైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూ లైనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము తర్వితగతిన అయ్యే విధముగా క్యూలైనులు నడిపారు. ఆలయ శానిటేషన్ విషయమ్మై ఎప్పటికప్పుడు ప్రత్యేక శద్ధ వహించారు. శ్రీ స్వామి వారి అన్నప్రసాదము భక్తులు స్వీకరించారు. క్యూలైనులలో భక్తులకు ఉచితముగా పాలు, మజ్జిగ, త్రాగునీరు దేవస్థానము వారు అందించినారు. సోమవారము వివిధ సేవా రుసుములు, అన్నదాన విరాళములు, ప్రసాద విక్రయము ద్వారా రూ.7,00,000/-లు ఆదాయము వచ్చిందని తెలిపారు. స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ జాయింట్ ఐజి కోడాలి పుష్పలత శ్రీ స్వామి వారిని దర్శించుకున్నవారిలో ఉన్నారు. పరమశివునికి అత్యంత ప్రీతికరమ్మైన కార్తీక పౌర్ణమి పర్వదినము దృష్ట్యా భక్తుల సౌకర్యార్ధము ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనము తర్వితగతిన దర్శించుకొనుటకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాట్లు మరియు క్యూ లైన్లులో ఉన్న భక్తులకు త్రాగు నీరు, మజ్జిగ మరియు పాలు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకొనుచున్నామని, భక్తుల రద్దీ దృష్ట్యా శాంతి భద్రతలు నిమిత్తం పోలీసుశాఖ వారిని మరియు అగ్నిమాపకశాఖ, పంచాయితీశాఖ, ఆరోగ్యశాఖల సిబ్బంది సేవలు వినియోగించుకొనుట జరుగునని దేవస్థాన ఉపకమీషనరు తెలిపినారు. భక్తుల రద్దీని దృష్ట్యా బుధవారము కార్తీక పౌర్ణమి రోజున ఉదయం నుండి మధ్యాహ్నం గం.3.00 వరకు వాహన పూజలు నిలుపుదల చేయటమ్మైనదని కావున భక్తులు సదరు విషయము గ్రహించి దేవస్థాన సిబ్బందికి సహకరించవలసినదిగా ఆలయ ఉపకమీషనరు తెలిపారు.

# పూరి - తిరుపతి ట్రైన్ లో 2 కేజీల గంజాయి స్వాధీనం..

**-గంజాయి తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**


**-బాపట్ల ఎస్ బి సిఐ రాంబాబు**





**బాపట్ల రూరల్ నవంబర్03( లక్ష్యం న్యూస్):** బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాలమేరకు మేరకు మాదకద్రవ్యాల తనిఖీలలో భాగంగా సోమవారం మధ్యాహ్నం 3:30 గంటలకు పొన్నూరు నుండి చీరాల వరకు పూరి - తిరుపతి ట్రైన్ ను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో 2 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ బి సీఐ రాంబాబు మాట్లాడుతూ.. గంజాయి తరలించిన రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. అడ్డదారుల్లో డబ్బు సంపాదించాలని ఇటువంటి వాటికి పాల్పడి జీవితం నాశనం చేసుకోవద్దని రాంబాబు తెలిపారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని అన్నారు.

## ఎంపీ కేశినేని శివనాథ్ ను కలిసి
# రెండు తెలుగు రాష్ట్రాల ప్రెస్ అకాడమీ చైర్మన్లు



**లక్ష్యం న్యూస్ :విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా ఎంపీ కేశినేని శివనాథ్ ను కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ ను ఐ.జె.యు, ఎ.పియు.డబ్ల్యూ, జె నేతలతో కలిసి రెండు తెలుగు రాష్ట్రాల ప్రెస్ అకాడమీ చైర్మన్లు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రస్తుతం మీడియాలో నెలకొన్న పరిస్థితుల గురించి, పలు రాజకీయ అంశాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ.జె.యు జాతీయ కార్యదర్శి డి.సోమసుందరరావు, ఎ.పి.యు.డబ్ల్యూ.జె రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు, ఎ.పి.యు.డబ్ల్యూ.జె ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ మరియు కళాశాల విద్యార్థుల ఆటోమోటివ్ ఇండస్ట్రియల్ విజిట్

**నరసరావుపేట నవంబర్ 03 (లక్ష్యం న్యూస్)::** పల్నాడు జిల్లా, రొంపిచర్ల మండలం, పీ.ఎం .శ్రీ. ఏ.పీ.మోడల్ స్కూల్ మరియు కళాశాల విద్యార్థులు సమీప పట్టణం నరసరావుపేటలోని టీ.వీ.ఎస్. షోరూం నందు ఇండస్ట్రియల్ విజిట్ చేశారు. పుస్తకాలలో చదివిన పలు అంశాలను ఆసక్తిగా చూసి పరిశీలన ద్వారా తేడాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని గురించి పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్. బి.రవి నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్ లో ఉత్సాహంగా పాల్గొన్నారని, టూస్ట్రోక్,ఫోర్స్ట్రోక్ ఇంజన్ల పనితీరును తమ పుస్తకాల్లో పాఠ్య రూపంలో నేర్చుకున్న వాటిని అనుభవపూర్వకంగా చూసి తేడాలను గమనించారని, డీజిల్ ఇంజన్, పెట్రోల్ ఇంజిన్ ద్వారా నడిచే యంత్రాలు వాటి పనితీరును, వాటికున్న పరిమితులను అంచనా వేశారని, దేశ పురోభివృద్ధికి, కాలుష్య రహిత వాతావరణ నిర్మాణానికి అధునాతనంగా వస్తున్న



ఎలక్ట్రికల్ వెహికల్స్ ని పరిశీలించారని, సెల్ఫోన్లో వలె బ్యాటరీల అమరిక ద్వారా ఛార్జ్ (ఉత్పత్తి) అయిన విద్యుత్ శక్తి ఎలక్ట్రో మాగ్నెటిక్ పవర్ గా మారి గతి శక్తిని కలిగించడం ఆశ్చర్యంగా తిలకించారని, పర్యావరణానికి ఎలక్ట్రికల్ వాహనాలు ఎంతో మేలని అనుభవం ద్వారా గ్రహించారని,




తమ చదువుల ద్వారా భవిష్యత్ తరాలకి ఎటువంటి వాహనాలను అందించాలి అనే అంశంపై లక్ష్యాత్మక నిర్ణయాలు చేసుకున్నారని తెలియజేశారు. ఈ పర్యటనకు సహకరించిన ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు.

# సాఫ్ట్‌బాల్‌లో మాచర్ల విద్యార్థుల జయభేరి

## - రాష్ట్రస్థాయి పోటీలకు ఆరుగురు సెయింట్ ఆన్స్ క్రీడాకారులు ఎంపిక

**మాచర్ల రూరల్ (లక్ష్యం న్యూస్ ):** క్రీడా రంగంలో మాచర్ల పట్టణానికి చెందిన విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. 69వ ఎస్‌జీఎఫ్ (%గా+ఫీ%) స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ పోటీలకు మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్కు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. పల్నాడు జిల్లా రొంపిచర్ల జడ్పీ హైస్కూల్‌లో ఇటీవల అండర్-17, అండర్-14 విభాగాల్లో జరిగిన సెలక్షన్లలో ఈ విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. రాష్ట్ర సాఫ్ట్‌బాల్ ఆర్గనైజర్ సెక్రెటరీ పి. నరసింహారెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ ఎంపికలకు ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి దాదాపు 250 మంది క్రీడాకారులు హాజరయ్యారు. రాష్ట్రస్థాయిలో పాల్గొనే విద్యార్థులు:అండర్-17 బాలుర విభాగం: మత్తే భూపేంద్ర కుమార్, అందుగుల అగస్త్య, తెల్లగొర్ల గణేష్. అండర్-17 బాలికల విభాగం: మత్తె విజయలక్ష్మి. అండర్-14 బాలుర విభాగం: ఇస్వంత్ కుమార్, అజయ్ కుమార్. అండర్-17 విభాగంలో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 20 నుంచి 22 వరకు పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లోబీ అండర్-14 విభాగంలో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 22 నుంచి 24 వరకు పులివెందులలో జరిగే పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా, రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ తుమ్మ సుజాత ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమంగా



రాణించి, జాతీయస్థాయిలో పల్నాడు జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ శ్వేత, పీఈటీ మత్తె సంతోష్ ప్రభు కుమార్ ఉపాధ్యాయుడు సంతోష్, రత్నప్రకాష్, వినేష్, వెంకట్, నాగేశ్వరావు, ప్రతాప్, శౌరిరాజు, వరప్రసాద్, కిరణ్, మధురవాణి, అనూష, సబిత, వర్జిని కుమారి, మెర్సీ రోస్ శ్రీదేవి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పీజీఆర్ఎస్ ఫిర్యాదుదారులతో జిల్లా అధికారులే నేరుగా మాట్లాడాలి

- ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- వివిధ సమస్యలపై 413 వినతులు సమర్పించిన ప్రజలు

**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి.**

విశాఖపట్టణం,నవంబర్ 03: ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ఫిర్యాదుదారులతో సంబంధిత శాఖల జిల్లాస్థాయి అధికారులే నేరుగా మాట్లాడాలని, దిగువ స్థాయి సిబ్బంది మాట్లాడడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తేల్చి చెప్పారు. ఆడిట్ నివేదికల పరిశీలన, ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల నుంచి వచ్చిన స్పందన,



సంతృప్తి తదితర నివేదికల సునిశిత పరిశీలన అనంతరం కలెక్టర్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇతర అధికారులతో, సిబ్బందితో ఫోన్లు చేయించి తూతూమంత్రంగా ఎండార్స్మెంట్ ఇవ్వడానికి వీల్లేదని, ప్రతీ ఫిర్యాదుదారుతో అధికారులు తప్పకుండా మాట్లాడాల్సిందేనని ఉద్ఘాటించారు. గతంలో వచ్చిన ఫిర్యాదులు, అధికారులు తీసుకున్న చర్యలు, ఇచ్చిన నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన అధికారులు ఫిర్యాదుల పరిష్కారంలో మరింత చొరవ చూపాలని, కాలయాపన చేయకుండా నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవలి

## భారత మహిళా క్రికెటర్ల ఘన విజయం ..
# హృదయాల నుంచి చెరిగిపోని చారిత్రక ఘట్టం





**-ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లు భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు : అనితా భాయి**

**-మహిళల్ని అన్నిరంగాల్లో అన్నివేళలా ప్రోత్సహించడంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.. మంత్రి నారాలోకేశ్ లు ఎప్పుడూ ముందుంటారు : నియోజకవర్గ మహిళానేతలు, కౌన్సిలర్లు.**

**- భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ కప్ గెలిచిన సందర్భంగా క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుమహిళల ప్రత్యేక వేడుకలు**

**చిలకలూరిపేట నవంబర్ 3 లక్ష్యం న్యూస్**

భారత మహిళా క్రికెటర్లు తమ అసమాన ప్రతిభా, సామర్థ్యంతో ప్రపంచ కప్పు గెలిచిన ప్రత్యేక సందర్భాన్ని నియోజకవర్గ తెలుగుమహిళా విభాగం, పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు సంతోషంగా వేడుక చేసుకున్నారు. భాతర క్రికెటర్ల ఫైనల్ మ్యాచ్ చూసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుగారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మహిళానేతలు, జట్టుకు అభినందనలు తెలుపుతూ కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఆ వివరాలు వారిమాటల్లోనే ..!నియోజకవర్గ తెలుగు మహిళా విభాగం అధ్యక్షురాలు అద్దంకి అనితా భాయి మాట్లాడుతూభారతజట్టు విజయం సాధించాలని చంద్రబాబు, లోకేశ్, ప్రత్తిపాటి బలంగా కోరుకున్నారు. ప్రపంచమంతా ఇండియావైపు చూసేలా చేసిన భారత మహిళా క్రికెటర్లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాము. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ రాష్ట్ర మహిళలకు ఆర్థిక స్థిరత్వం కల్పించడంతో పాటు.. వారి శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పారు. అటువంటి నాయకుల సారథ్యం రాష్ట్రానికి, ముఖ్యంగా తెలుగుమహిళలకు ఎంతో మేలు చేస్తోంది. భారత మహిళా క్రికెట్ జట్టు విజయం సాధించాలని బలంగా కోరుకున్న వారిలో చంద్రబాబు, లోకేశ్ ముందువరసలో నిలిచారని అన్నారు.

**కౌన్సిలర్ కూన ప్రమీల మాట్లాడుతూ**


మహిళా క్రికెట్ జట్టు విజయాన్ని శాసనసభ్యులు ప్రత్తిపాటి మాతో పంచుకొని ఆనందించారని అన్నారు. మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, మంత్రి నారా లోకేశ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం. భారత జట్టు ప్రపంచకప్ ఫైనల్ కు చేరిన శుభసందర్భాన్ని పురస్కరించుకొని శాసనసభ్యులు ప్రత్తిపాటి స్థానిక క్యాంపు కార్యాలయంలో మహిళలు ఫైనల్ మ్యాచ్ చూసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు. మన జట్టు కప్పు గెలిచిన ప్రత్యేక క్షణాల్లో ప్రత్తిపాటి తమ ఆనందాన్ని మాతో పంచుకున్నారు. ఫైనల్ మ్యాచ్ నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి ముందుగానే నియోజకవర్గంలోని మహిళా విభాగాలకు సమాచారం అందించారు. ముంబైలో ఫైనల్ మ్యాచ్ జరుగుతున్నా..ఇక్కడే జరుగుతుందా అనిపించేలా మ్యాచ్ ముగిసేవరకు మా సోదరీమణులు తమ ఆనందోత్సాహాలతో ప్రతి బాల్ కు జట్టుకు మద్ధతుగా నిలిచారని అన్నారు. తెలుగుమహిళా విభాగం పట్టణ ప్రధాన కార్యదర్శి యలగాల సుజాత మాట్లాడుతూప్రపంచం భారత్ వైపు చూసేలా మన మహిళా జట్టు సత్తా చాటిందని అన్నారు. మహిళా క్రికెటర్ల చిరస్మరణీయ విజయాన్ని పురస్కరించుకొని ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. ప్రపంచం మొత్తం భారత్ వైపుచూసేలా మన దేశ మహిళా క్రికెటర్లు తమ సత్తా చాటారు. ఉత్తమ ఆటతీరుతో ప్రతి ఒక్కరి మనసు గెలిచిన మహిళా క్రికెటరర్లు అందరికీ పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నాం. మహిళలు దేనిలోనూ తీసిపోరని చెప్పడానికి ఈ విజయమే నిదర్శనం. తెలుగు మహిళల్ని అన్ని రంగాల్లో ముందుండేలా ప్రోత్సహిస్తున్న మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి లోకేశ్, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు పట్టణ తెలుగు మహిళలందరి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మాద్దుమాల రవి, టీడీపీ నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, నజీరునిసబెగం, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర వైద్య కళాశాల రేడియాలజీ విద్యార్థులకు బంగారు పతకాలు

**లక్ష్యం న్యూస్:**-గీతం విశ్వవిద్యాలయం లో నిర్వహించిన రేడియాలజీ రాష్ట్ర స్థాయి సదస్సు నిన్న ఘనంగా ముగిసింది. ఈ సదస్సు లో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు నిర్వహించిన పరిశోధన పత్రాలు మరియు పరిశోధన పత్రికలు ప్రదర్శనలో ఆంధ్ర వైద్య కళాశాల పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు అద్భుతం గా రాణించారు. రాష్ట్ర స్థాయిలో 180 పరిశోధన పత్రికలు ప్రదర్శనకు అనుమతి లభించగా డా. జి. పుష్పిత, ప్రధమ స్థానం లో నిలిచి ప్రతిష్టాత్మకమైన వైజాగ్ సిటీ సబ్ చాప్టర్ అవార్డు బంగారు పతకం అందుకున్నారు. అలాగే



150 పరిశోధన పత్రాలు ప్రదర్శించగా డా. జయగురు సంబతరాజన్ ద్వితీయ బహుమతిగా డా. రాజారెడ్డి బంగారు పథకం మరియు డా. మేఘన అడిగ ప్రత్యేక ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. అవార్డు లు అందుకున్న విద్యార్థినీవిద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డా. సంధ్యాదేవి, కింగ్ జార్జ్ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డా. వాణి, రేడియాలజీ విభాగాధిపతి డా. బుజ్జి బాబు, రేడియాలజీ ఆచార్యులు డా.ఉమా మహేశ్వర రావు, ఫాకల్టీ మరియు తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.



## బాపతు వారి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో డాక్టర్ భార్గవరెడ్డి....

**నకరికల్లు,నవంబర్ 3(లక్ష్యం న్యూస్):**

ఎస్వీ గ్రాండ్ నరసరావుపేట నందు నకరికల్లు మండలం దేచవరం గ్రామానికి చెందిన బాపతు చెన్నారెడ్డి శారదల కుమారుడు డాక్టర్ సాయి తేజారెడ్డి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి...ఈ కార్యక్రమంలో తదితర మండల నాయకులు పాల్గొన్నారు...

## స్వగ్రామాన్ని.. సొంత రాష్ట్రాన్ని ప్రేమించడం.

# అభివృద్ధి చేయడం చాలా గొప్ప విషయం.. ప్రత్తిపాటి




– పదిమందికి మేలు చేయని, సమాజ హితానికి ఉపయోగపడని జీవితం.. వ్యక్తిత్వం ఎప్పటికీ అసంపూర్ణమే.

– హైదరాబాద్ లో స్థిరపడిన నాదెండ్ల గ్రామస్తుల కార్తీక మాస 6వ ఆత్మీయ సమావేశంలో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట నవంబర్ 3 లక్ష్యం న్యూస్**

జీవితంలో ఎంత ఉన్నతస్థానానికి ఎదిగినా, జన్మనిచ్చిన తల్లిని.. పుట్టిన ఊరును ఎవరూ ఎప్పటికీ మర్చిపోరని, అలా సమాజానికి దూరంగా జీవించేవారు ఎన్నిఘనతలు సాధించినా అవన్నీ నిష్ప్రయోజనమేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. పదిమందికి మేలుచేయని, సమాజానికి ఉపయోగపడని వ్యక్తిత్వం. జీవితం ఎప్పటికీ అసంపూర్ణమేనని చెప్పారు. హైదరాబాద్ కూకట్ పల్లిలో జరిగిన నాదెండ్ల గ్రామస్తుల 6వ ఆత్మీయ సమావేశానికి ప్రత్యేక అతిథిగా హాజరైన ప్రత్తిపాటి.. జంట నగరాల్లో స్థిరపడి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ పేరుపేరునా అభినందించిన అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడారు.ఏ దేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అన్న తీరుగా తెలుగువారు ప్రపంచంలో ఎక్కడున్నా.. ఎంత ఉన్నతస్థానంలో ఉన్నా జన్మభూమిపై తమకున్న మమకారాని విడిపెట్టలేరని ప్రత్తిపాటి తెలిపారు. హైదరాబాద్ లో స్థిరపడి, వివిధ రంగాల్లో గొప్పగా స్థిరపడిన నాదెండ్ల గ్రామస్తుల పవిత్రమైన కార్తీక మాసాన గ్రామంలో సమావేశం కావడం అభినందించాల్సిన విషయమన్నారు. నాదెండ్ల గ్రామాన్ని రాష్ట్రంలో మేటిగా అభివృద్ధి చేయడంపై గ్రామస్తులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి, అందరూ ఏడాదిలో ఒక్కసారైనా సమావేశమై తమ గ్రామ..నియోజకవర్గ.. రాష్ట్ర ప్రగతికి తమవంతు చేయూత నందించాలని ప్రత్తిపాటి కోరారు. హైదరాబాద్ లో స్థిరపడిన గ్రామస్తులందరినీ ఒకచోటికి చేర్చి ప్రత్యేక ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసిన స్థానిక కమిటీ సభ్యుల్ని ప్రత్తిపాటి అభినందించారు. కుటుంబసభ్యులతో సహా సమావేశంలో పాల్గొన్న హైదరాబాద్ లో స్థిరపడిన నాదెండ్ల గ్రామ వాస్తవ్యులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటిని ఘనంగా సన్మానించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే ప్రత్తిపాటికి వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీ. వెంకటేశ్వరరావు, నల్లమోతు అమరేశ్వరరావు, కాట్రగడ్డ పరమేశ్వరరావు, నల్లమోతు కోటేశ్వరరావు, నల్లమోతు జయరాం, నాదెండ్ల గ్రామ కమిటీ సభ్యులు నల్లమోతు శివరాం ప్రసాద్, నల్లమోతు బాలమురళీ కృష్ణ, చేకూరి అమరేశ్వరావు, కాట్రగడ్డ పరమేశ్వరరావు, నల్లమోతు ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఏడు ఫిర్యాదులు:

### తాసిల్దార్ కిరణ్ కుమార్

– ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలి




**మాచర్ల రూరల్ (లక్ష్యం న్యూస్)**

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి ఏడు ఫిర్యాదులు వచ్చినట్లు తాసిల్దార్ కిరణ్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చిన ఫిర్యాదులలో రెండు ఇంటి స్థలాల కొరకు, నాలుగు వృద్ధాప్య పింఛన్ల కొరకు దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు.మరొక ఫిర్యాదులో, అంబేద్కర్ సెంటర్ల వద్ద బహిరంగ మూత్ర విసర్జన నివారణకు మున్సిపాలిటీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. పీజీఆర్ఎస్‌లో నమోదు అయిన ప్రతి ఫిర్యాదును సంబంధిత గడువు లోపు పరిష్కరిస్తామని తాసిల్దార్ కిరణ్ కుమార్ హామీ ఇచ్చారు

**ఇంటి స్థలం కోసం దరఖాస్తు:**

నిరుపేదలు, ఇల్లు లేని వారు ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దార్ ఈ సందర్భంగా కోరారు. ఖాళీ స్థలం కలిగి ఉండి, సొంతంగా ఇల్లు నిర్మించుకోలేనివారు రాష్ట్ర ప్రభుత్వ హౌస్ స్కీమ్ కింద ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) అనిల్ కుమార్, వీఆర్వో నాగేశ్వరరావు, ఇతర వీఆర్వోలు, అధికారులు పాల్గొన్నారు

## ఇప్పటి జనాభా కు, భవిష్యత్తు కు తగ్గట్టు బస్సుస్టాండ్ ను అభివృద్ధి చేయండి ప్రయాణికులు మనవి



**లక్ష్యం న్యూస్**

నందిగామ బస్టాండ్ లో ఎండలో అవస్థలు పడుతున్న ప్రయాణికులు 1976 నిర్మాణం అసమయం నందిగామ జనాభా తగ్గట్టు నిర్మించిన బస్సుస్టాండ్‌టైంకి బస్ లు రాక ఎండలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులుపాపం ప్రయాణికుల కష్టాన్ని గుర్తించలేకపోతున్న APSRTC అధికారులు 2011 జనాభా లెక్కల ప్రకారం, నందిగామ మొత్తం జనాభా 92,291. ఇందులో 46,218 మంది పురుషులు మరియు 46,073 మంది మహిళలు ఉన్నారు. 2025, నందిగామ గ్రామ ప్రస్తుత అంచనా జనాభా 2.81 కి (2,812) అంచనా వేయబడింది, ఇది 2011 జనాభా లెక్కల ప్రకారం నందిగామ జనాభా నుండి 7.73% పెరిగింది. 2025లో, అంచనా వేయబడిన పురుషుల జనాభా 1.42 కి, మరియు స్త్రీ జనాభా 1.39 కిపెరిగింది ప్రయాణికులు సంఖ్య విపరీతంగా పెరిగింది చుట్టు ప్రక్కల గ్రామాల నుండి కూడా ప్రయాణికులు పెరిగారు. బస్సు కోసం వేచి ఉండాలి అంటే కనీసం నీడ కూడా లేని పరిస్థితి అధికారులు గుర్తించాలి అని ప్రయాణికులు కోరుకుంటున్నారు

## పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో

# భాగంగా పోలీసులు నిర్వహించిన ఓపెన్ హౌస్

### – ప్రారంభించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్.






**అనకాపల్లి లక్ష్యం ప్రతినిధి**

అనకాపల్లి, నవంబర్ 03: పోలీసు అమరవీరులు విధి నిర్వహణలో చూపిన త్యాగాలకు నివాళులర్పిస్తూ, అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంలో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయం ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "పోలీసులు సమాజ రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను ధారపోసిన మహానుభావులు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, విద్యార్థులకు పోలీసులు విధులు నిర్వర్తించే సమయంలో ఉపయోగించే అత్యాధునిక ఆయుధాలు, పరికరాల గురించి అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యం, అని పేర్కొన్నారు.పోలీసు శాఖపై ఆసక్తి కలిగిన విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా నైపుణ్యాలు, శిక్షణ, క్రమశిక్షణల ప్రాధాన్యతపై అవగాహన ఏర్పడుతుందన్నారు. "పోలిసు శాఖ ప్రజల సేవకే అని యువత గుర్తించాలి. భవిష్యత్తులో పోలీసులు కావాలనుకునే ప్రతిభావంతులు ముందుకు రావాలి," అని జిల్లా ఎస్పీ వివరించారు.ఆయుధాలు పరికరాలు ఏకె–47, పిస్టల్ గ్లోక్–17, కార్బన్, ఇన్సాస్ రైఫిల్, మల్టీ గ్యాస్ గన్ లాంచర్, గ్రెనేడ్ తదితరాలుభద్రతా పరికరాలు రైట్ గేర్ సెట్స్, బాంబ్ డిఫ్యూజల్ పరికరాలు, నైట్ విజన్, సెర్చ్ మెటల్ డిటెక్టర్లుకమ్యూనికేషన్ పరికరాలైనా శాటిలైట్ ఫోన్, స్కానర్, వి.హెచ్.ఎఫ్ సెట్స్, రోబో సూట్‌డాగ్ స్క్వాడ్ కు చెందిన బన్నీ (మత్తు పదార్థ గుర్తింపు), రియో (ట్రాకింగ్), లక్కీ (మందు పాతర గుర్తింపు)ఫింగర్ ప్రింట్ మరియు క్లూస్ టీం నేరస్థల పరిశోధనలో సాక్ష్యధారల సేకరణ పద్ధతులువిద్యార్థులు ఆసక్తిగా పరికరాలను పరిశీలించి, పోలీసు విభాగం పనితీరుపై ప్రశ్నలు అడిగి అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ మూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, రమేష్, గఫూర్, రామకృష్ణరావు, మన్మధరావు, అనకాపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ విజయ, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రతిపాటి



**చిలకలూరిపేట నవంబర్3లక్ష్యం న్యూస్**

నాదెండ్ల మండలం, అమీన్ సాహెబ్ పాలెం గ్రామానికి చెందిన ముత్యాల హనుమంతరావుకుమారుడు, పట్టణ బూత్ కన్వీనర్ కనుమూరి సత్యనారాయణకుమార్తె ల వివాహ వేడుకకు మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరై, ఆ నూతన వధూవరులు రాజేష్ – సాయి ప్రసన్న ను ఆశీర్వాదించి, వారికివివాహ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ వేడుకలో తెలుగుదేశం పార్టీనాయకులుగుర్రంనాగపూర్ణచంద్రరావు, మద్దుమాల రవి, పాములపాటి శివకుమారి, కుల్లి చిన్నబాబు, పూనాటి బ్రహ్మయ్య, పూనాటి శ్రీనివాసరావు తదితరులుపాల్గొన్నారు. పట్టణంలోని, 8వ వార్డ్, యాదవుల బజార్ కి చెందిన గోపిదేశీ శ్రీను కుమారుడు నియోజకవర్గ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి నాగ బాలకృష్ణ ( బాలయ్య ) వివాహ వేడుకకు మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుహాజరై, ఆ నూతన వధూవరులను ఆశీర్వాదించరు. పట్టణంలోని ఎస్ఎంఎస్ కళ్యాణమండపం నందు జరుగుచున్న పురుషోత్తపట్నం కి చెందిన షేక్ మొహిద్దీన్ కుమారుని వివాహ ( నిఖా ) వేడుకకు మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుహాజరై, ఆ నూతన వధూవరులు షేక్ అబ్దుల్ కరీం – హసీన ను ఆశీర్వాదించరు.

## సుగాలీకాలనీవాసులకనీసఅవసరమైన

# స్మశానవాటికఏర్పాటుకుస్థలంకేటాయించవలి

### – రాష్ట్ర ప్రభుత్వానికి నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ విజ్ఞప్తి.

**చిలకలూరిపేట నవంబర్ 3 లక్ష్యం న్యూస్**

పట్టణంలో అర్ధశతా బ్ది కాలానికి పైగా జిల్లాలోని వివిధ తండాల నుండి జీవనాధారం కోసం వలస వచ్చి సాంబశివ నగర్ లో స్థిర నివాసం ఏర్పరచుకున్న పది వేల మందికి పైగా షెడ్యూల్ తెగలకు చెం దిన సుగాలీలకు కనీస అవసరమైన ప్రత్యేక స్మశాన స్థలాన్ని కేటాయించలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం. రా ధాకృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్నలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సో మవారం నాడు కాంగ్రెస్ పార్టీ నా యకులు సుగాలీల సమస్యను పరి ష్కరించాలని కోరుతూ మండల డి ప్యూటీ తహసీల్దార్ కి వినతి ప త్రం సమర్పించారు. సుదీర్ఘకాలంగా పరి ష్కారానికి నోచుకోని సుగాలీలకు ప్ర త్యేక స్మశాన వాటిక స్థలాన్ని కేటా యించి సమస్యను పరిష్కరించాల ని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. మానవుని కనీస అవసరాలలో ఒకటైన స్మశానం లేక నిరుపేద సుగా లీలు తీవ్రమైన ఇబ్బందులు పడు తున్నారన్నారు. పాలకులు మారినా ప్రభుత్వాలు మారినా సుగాలీల స మస్య పరిష్కారం కావటం లేదన్నా రు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పం దించి సుగాలీలకు స్మశాన వాటిక స్థలాన్ని ఏర్పాటు చేయాలన్నారు. వారికి స్థలం కేటాయించేంతవరకు కాంగ్రెస్ పార్టీ దశలవారీ పోరాటాన్ని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హవల్దార్ మేజర్ కేతావతు మంత్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం నాయకులు కేతావతు సాంబశివ నాయక్ కేతావత్ భీమా నాయక్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ చిలకలూరిపేట మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు షేక్ ఖాజాబుడే ప్రముఖ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## కారంపూడి పల్నాటి ఉత్సవాల పై ఆర్డిఓ అధ్యక్షతన గురజాలలో సమన్వయ సమావేశం

– సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాలి

– మీడియతో కారంపూడి తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్

**కారంపూడి నవంబర్ 3(లక్ష్యం న్యూస్)**

ఈ నెల 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు కారంపూడిలోని వీర్లగుడి ప్రాంగణంలో జరిగే పల్నాటి విరారాధన ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించాలనే ఉద్దేశంతో 4వ తేదీ మంగళవారం గురజాల రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో రెవిన్యూ డివిజన్ అధికారి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమన్వయ సమావేశం నిర్వహించడం జరుగుతుందని కారంపూడి తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ సోమవారం ఒక ప్రకటన ద్వారా మీడియాకు తెలిపారు. ఈ సమావేశంలో మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి. బ్రహ్మానందరెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు. శ్రీకృష్ణదేవరాయలు పాల్గొంటారని కావున కారంపూడి మండలం నందు వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు స్వచ్ఛందసంస్థలకు సంబంధించిన సభ్యులు పాల్గొని ఉత్సవాలకు చేపట్టవలసిన పనుల పై ప్రణాళికను సిద్ధం చేసుకొని తప్పక ఈ సమావేశానికి హాజరుకావాలని అయన కోరారు.

## కూటమి నాయకుల ఆధ్వర్యం లో తుఫాన్ ప్రభావిత మత్స్యకార కుటుంబాలకు రేషన్ పంపిణీ



**మధురవాడ లక్ష్యం ప్రతినిధి నవంబర్ 3**


మోంథ తుఫాన్ వలన బాధపడి సముద్రపు వేట పై ఆధారపడిన మత్స్యకార కుటుంబాలకు ఈరోజు 5 వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత ,కూటమి నాయకుల చేతుల మీదగా నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మొల్లి హేమలత మరియు జనసేన, బిజెపి నాయకులు దేవరశివ, ఎండ అప్పారావు మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప కాలనీ లో గల సముద్రపు వేటపై జీవనం సాగించే మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం కేజీ కందిపప్పు పంచదార ఇతర నిత్యావసర సరుకులు రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తుందని,అలాగే తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో దెబ్బతిన్న నివాసాలకు రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందిస్తుందని, ముందస్తుగా రాష్ట్ర ప్రభుత్వం సహాయ చర్యలు చేపట్టడం వలన పెద్దగా ఆస్తి ప్రాణ నష్టం ఏర్పడలేదని, ఇది కేవలం సమర్థవంతమైన కూటమి పాలనవలనే ఇది సాధ్యపడిందని అందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు,మంత్రి నారా లోకేష్ కు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆమె అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశ అభివృద్ధికి ఎంతగానో ప్రత్యేక ప్రణాళికలు రచిస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లో దేశం అభివృద్ధిలో ఉన్నత స్థాయికి చేరుకుంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ జనసేన బీజేపీ నాయకులు దేవర శివ, ఎండ అప్పారావు, ఈగల రవికుమార్, కొండపు రాజు, రావు నాయుడు, చక్రపాణి, దారవు సూరిబాబు,నాగేశ్వరరావు, వెంకటేష్ ,ఆదినారాయణ, ఈశ్వరరావు,బోర వెంకటేష్,రమేష్,ఆర్ కె రెడ్డి,కృష్ణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నాదెండ్ల రహదారిపై రోడ్డు ప్రమాదం..

### - బియ్యం లారీ బోల్తా, ఒకరు మృతి, ఐదుగురికి తీవ్ర గాయాలు..

**నాదెండ్ల నవంబర్ 3 లక్ష్యం న్యూస్**




మండల పరిధిలోని రహదారిపై ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రేషన్ బియ్యం లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడడంతో ఒకరు స్పాట్‌లోనే మృతి చెందగా, ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి.సమాచారం అందుకున్న వెంటనే నాదెండ్ల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. గాయపడిన వారిని వెంటనే స్థానికులు, పోలీసుల సహాయంతో చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని, పోస్ట్‌మార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి గల కారణాలను నాదెండ్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న కన్నా..



### రుద్రు వారి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో కన్నా....

**నకరికల్లు,నవంబర్ 3(లక్ష్యం న్యూస్):** నకరికల్లు మండలం చేజర్ల గ్రామం నందు రుద్రు వారి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ... ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ, మండల,గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....

## నారీమణులు విశ్వవిజేతలుగా నిలవటం

# దేశానికి గర్వకారణం.


లోక్ జనశక్తి పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ

–భారత మహిళా క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన లోక్ జనశక్తి పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్...

**సత్తెనపల్లి,నవంబర్ 3(లక్ష్యం న్యూస్ ):** మన మహిళలు క్రికెట్ ను అద్భుతంగా ఆడి వన్డే వరల్డ్ కప్ ను మొదటి సారిగా కైవసం చేసుకొని విశ్వ విజేతలుగా నిలవటం దేశానికి గర్వకారణని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. మనో ధైర్యం, క్రమశిక్షణ, సంకల్పం, సమిష్టి కృషి ఉంటే మహిళలు ఎంతటి ఉన్నత శిఖరాన్నైనా అధిరోహిస్తూ దేశం గర్వించేలా ప్రతిభ కనపర్చవచ్చని చాటి చెప్పారని ఆయన కొనియాడారు . గతంలో రెండు సార్లు అందినట్లుగా అంది చేజారిన ప్రపంచ కప్ ఈ సారి మన నారీమణులు అద్భుతంగా ఆడి చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయేలా విశ్వ విజేతలుగా నిలిచారని పేర్కొన్నారు. భారత మహిళా జట్టు, కోచ్ బృందానికి, క్రికెట్ బోర్డు సభ్యులకు ఆయన శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వన్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణలు కూడా భారత మహిళా క్రికెట్ జట్టుకు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపినట్లుగా ఆయన పేర్కొన్నారు...

## విద్యార్థులకు మెరుగైన విద్య, పోషకాహారం అందించాలి

**- విద్యాశాఖ ఆర్జేడీ**
**- యడ్లపాడులో జెడ్పీహైస్కూల్ ఆకస్మిక తనిఖీ**
**-మధ్యాహ్న భోజన పథకం, బోధనా విధానాలపై సమీక్ష**





**యడ్లపాడు నవంబర్ 3 లక్ష్యం న్యూస్**

విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్జేడీ) లింగేశ్వర రెడ్డి సోమవారం యడ్లపాడు గ్రామంలోని జెడ్పీహైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, హైస్కూల్ ప్లస్%-%2 విద్యాబోధన, ప్రగతి అంశాలపై పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం, మెరుగైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు, సిబ్బందికి సూచించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకం అమలులో ఇంకా మెరుగుదల అవసరమని పేర్కొన్నారు. భోజనం నాణ్యతను మరింత పెంచాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఈ పథకం ఎందుకు అమలు చేస్తుందో, దాని లక్షాయలు ఏమిటో సంబంధిత సిబ్బంది అర్థం చేసుకోవాలని స్పష్టం చేశారు. పథకం లక్ష్యాలు, మెనూ వివరాలను బయట అందరికీ తెలిసేలా ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భోజనం లేదా కూరల తయారీలో ఏ వస్తువుల్ని ఎంతెంత మొత్తంలో వేస్తే విద్యార్థులకు మంచి పోషకాలు లభిస్తాయో, ఆ వివరాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరతను వివరించారు. ఇంటర్ చదివే విద్యార్థినులకు బోధన నాణ్యత, ప్రగతి అంశాలపై సమీక్ష నిర్వహించారు. గ్రేడ్‌ల వారీగా విద్యార్థుల విభజన తీరును పరిశీలించారు. ఆయా గ్రేడ్లకు తగ్గ బోధన ప్రణాళికలు ఎలా ఉన్నాయనే విషయంపై ఆరా తీశారు. సీ, డి గ్రేడ్ విద్యార్థుల్ని మరింత మెరుగు పరిచే దిశగా రోజు మార్చి రోజు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఆర్జేడీ తెలిపారు. విద్యాశాఖ కమిషనర్ రూపొందించిన పదోతరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక విధానాన్ని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేసేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు.

## కార్తీక సోమవారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మహా విశాఖ నగర మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస్.





**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి నవంబర్ 3**

కార్తీకమాసం రెండవ సోమవారం సందర్భంగా పెద్దగాదిలి శ్రీ కృష్ణ యువజన సేవ సంఘం వారి ఆధ్వర్యంలో కార్తీక సోమవారం ప్రత్యక పూజులో మహా విశాఖ నగర మాజీ మేయర్ శ్రీమతి శ్రీ హరి వెంకట కుమారి శ్రీనివాస్ పాల్గొని పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదలు స్వీకరించారు. అనంతరం మాజీ మేయర్ మాట్లాడుతూ ఈ యొక్క కార్తీక సోమవారం పర్వదినాన కాశీ విశ్వేశ్వర పూజలో పాల్గొనటం చాలా ఆనందదాయకం. ఈ యొక్క కార్తీక మాసం లో చేసే పూజలన్నీ సత్ఫలితాలు ఇస్తాయని అదే విధంగా ఆ మహా శివుడు అనుగ్రహం విశాఖ నగర ప్రజలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యువజన సేవా సంఘం కమిటీ సభ్యులు, మహిళలు, యువత, పాల్గొన్నారు

# విద్యార్థుల సంఖ్యపై ఆర్జేడీ విచారణ

**- ఉపాధ్యాయుల సర్దుబాటు, రికార్డుల అప్పగింతపై దృష్టి**

**యడ్లపాడు నవంబర్ 3 లక్ష్యంన్యూస్**



విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్జేడీ) లింగేశ్వర రెడ్డి సోమవారం యడ్లపాడులోని లూథరన్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. గతంలో ఈ పాఠశాల మూసివేతకు ఉత్తర్వులు జారీ అయినప్పటికీ, రికార్డులు పూర్తిస్థాయిలో విద్యాశాఖకు అప్పగించకపోవడం, తిరిగి విద్యార్థులు ఉన్నారనే సమాచారం నేపథ్యంలో విద్యాసంస్థ నిర్వహణపై క్షేత్రస్థాయి విచారణకు వచ్చినట్లు ఆర్జేడీ విలేకర్లకు వెల్లడించారు. యడ్లపాడు ఎంఈవో ఎంవీ నాగరత్నంతో కలిసి విచారణకు వచ్చిన ఆయన విలేకర్లకు ఆయా వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం పాఠశాలలో కేవలం నలుగురు విద్యార్థులు ఉండగా, ఆరుగురు ఉపాధ్యాయులు ఉన్నట్లు గుర్తించామన్నారు. జోన్లవారీగా సర్‌ప్లస్ (అదనంగాఉన్న) ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారో మొదటిగా గుర్తిస్తున్నాము అని ఆర్జేడీ తెలిపారు. నిబంధనల ప్రకారం, ఈ అదనపు ఉపాధ్యాయులను లూథరన్ సంస్థ పరిధిలోని ఇతర పాఠశాలల్లోనే సర్దుబాటు చేయాల్సి ఉంది. అయితే ఆ దిశగా యాజమాన్యం చర్యలు తీసుకోలేదని ఆర్జేడీ ఆరోపించారు. దీంతో తాను స్వయంగా పరిశీలించి, సర్దుబాటు విషయాన్ని ఆచరణలోకి తీసుకువచ్చేందుకు చూస్తున్నామని స్పష్టం చేశారు. గతంలో పాఠశాల మూసివేతకు గల కారణాలను ఆర్జేడీ విశ్లేషించారు. గత మూడేళ్ల నుంచి హైస్కూల్ విద్యార్థుల సంఖ్య క్రమేణ తగ్గుతూ వచ్చింది. చివరకు జీరో హాజరు అని తెలియడంతో పాఠశాల మూసివేతకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని గుర్తుచేశారు. అయితే పాఠశాల మూసివేతకు సంబంధించిన రికార్డులను జిల్లా విద్యాశాఖ అధికారికి (డీఈవో) అప్పగించాలని గతంలో ఉత్తర్వులు ఇచ్చినా, అవి ఇంకా పూర్తి స్థాయిలో అప్పగించలేదన్నారు. ప్రస్తుతం మళ్లీ విద్యార్థులు ఉన్నారంటూ తెలియడంతో స్వయంగా పరిశీలించి తగు చర్యలు తీసుకుందాని విద్యాశాఖ భావిస్తోందని ఆర్జేడీ వివరించారు. దాదాపు ఐదు నెలలుగా ఈ ఆరుగురు ఉపాధ్యాయులు ఖాళీగా ఉన్న మాట వాస్తవమే అని ఆయన ధ్రువీకరించారు. పిల్లలు ఉన్నారా, వారికి సరిపడా స్టాఫ్ ఉన్నారా? అదనంగా ఉంటే వారి పరిస్థితి ఏంటి? వారిని ఎక్కడకు బదలాయించాలనే ఉద్దేశంతోనే తాము పరిశీలిస్తున్నామని ఆర్జేడీ వివరించారు. అలాగే ప్రస్తుతం ఉన్న నలుగురు పిల్లలు ఎక్కడ నుంచి వస్తున్నారు, ఎప్పుడు వచ్చారనే విషయాలను ఆరా తీయడం జరుగుతుందన్నారు. ఇక్కడ ఉన్న ఉపాధ్యాయులను మరోచోట బదిలీ చేసేందుకు ఆర్డర్లు కూడా సిద్ధంగా ఉన్నాయని, త్వరలోనే దానిని అమలు చేస్తామని తెలిపారు. పూర్తి పరిశీలన తర్వాత తదుపరి నిర్ణయాన్ని వెల్లడిస్తామని చెప్పారు.

## పణిదం గ్రామంలో రాశి సీడ్స్ వారి కొత్త పత్తి రకం అమేజ్ క్షేత్ర ప్రదర్శన,అవగాహనా సభ....





**సత్తెనపల్లి రూరల్,నవంబర్ 3(లక్ష్యం న్యూస్):**సత్తెనపల్లి రూరల్ పణిదం గ్రామంలో రాశి సీడ్స్ వారి సరికొత్త పత్తి విత్తనం అమేజ్ క్షేత్ర ప్రదర్శన,అవగాహనా సభ జరిగింది. ఈ క్షేత్ర ప్రదర్శనకు ముందుగా అవగాహనా సభలో రాశి సీడ్స్ టెర్రిటరీ మేనేజర్ గోపాల్ సాగర్ మాట్లాడుతూ..రాశి సీడ్స్ అంటే తెలియనివారు లేరనీ,ఇటీవలే రాశి సీడ్స్ 50 సంవత్సరాలు పూర్తిచేసుకుందని తెలిపారు.రాశి సీడ్స్ వారి అమేజ్ పత్తి విత్తనం గురించి మాట్లాడుతూ.. ఇది ముందస్తు రకం పత్తి విత్తన రకమని,ముందస్తు కాపు రకమని,రసం పీల్చు పురుగులను తట్టుకునే రకమని,జడ కాపు రకమని,దీని పంటకాలం 135 రోజులేనని,లావు సైజు కాయలని,తక్కువ సమయంలో ఎక్కువ దిగుబడినిచ్చే రకమని, రెండో పంటకు కూడా అనుకూలమైన రకం రాశి వారి అమేజ్ పత్తి విత్తనాలని తెలిపారు..అవగాహనా సభ అనంతరం క్షేత్ర ప్రదర్శన జరిగింది.ఈ రాశి వారి అమేజ్ పత్తి పత్తి విత్తనం గురించి రైతు కొల్లా.శ్రీనివాసరావు మాట్లాడుతూ..ఈ పత్తి విత్తనాలు ప్రతిఒక్క రైతు వేయదగిన రకమని,మంచి దిగుబడినిచ్చే పత్తి విత్తన రకమని తెలిపారు..ఈ క్షేత్ర ప్రదర్శన,అవగాహనా సభకు పణిదం,నందిగామ,భట్లూరు, అబ్బూరు,గుజ్జర్లపూడి,హుస్సేన్ నగర్, గారపాడు,గుడిపూడి గ్రామాలకు చెందిన వందలాది రైతులు,రాశి సీడ్స్ వారి ప్రతినిధులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ నిర్లక్ష్యమే హత్యకు కారణం!



**- చింతల తండా ఘటనపై బీఎస్పీ ఆగ్రహం: మాచర్ల తహసీల్దార్‌కు వినతిపత్రం**

**మాచర్ల రూరల్ (లక్ష్యం న్యూస్):**

మాచర్ల మండల పరిధిలోని విజయపురి సౌత్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల తండాలో గొర్రెల కాపరి పై జరిగిన దాడి, హత్య ఘటనకు ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం అని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నేత గుండాల సైదులు యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పశు సంపద రక్షణ, పశు పోషకుల అభివృద్ధి కోసం అమలు చేయాల్సిన 'యానిమల్ ప్రొటెక్షన్ యాక్ట్'లను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు ఆరోపించారు.ఈ మేరకు బీఎస్పీ నాయకులు సోమవారం మాచర్ల మండల తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ వినతిపత్రం అందజేశారు.అసైన్డ్ భూములు బందిఖానా అయ్యాయి:వినతిపత్రంలో బీఎస్పీ నాయకులు లేవనెత్తిన ప్రధానాంశాలు కింద విధంగా ఉన్నాయి:పశు సంపదకు రక్షణ కరువు: దేశంలో వ్యవసాయ రంగం తర్వాత పశుసంపదే కీలకమైన ఆర్థిక వనరుగా ఉన్నప్పటికీ, పశు పోషకులకు ప్రభుత్వం సరైన ప్రోత్సాహం, రక్షణ కల్పించలేకపోతోంది.కబ్జాదారుల ఆక్రమణ: గ్రామాలలో రాజకీయ నాయకుల అండదండలతో కొందరు దుర్మార్గులు ప్రభుత్వ అసైన్డ్, బీడు భూములను అడ్డగోలుగా కబ్జా చేయడంతో, పశువులు మేసుకునేందుకు అవకాశం లేకుండా పోయింది.కూలీలుగా మారుతున్న యాదవులు: పశువులకు మేత దొరకక, మేత భూములు కబ్జా కావడంతో.. నాగులవరం, సుబ్బారెడ్డిపాలెం వంటి గ్రామాలలో అనేకమంది యాదవులు తమ గొర్రెలు, పశువులను అమ్ముకుని కూలి పనులు చేసుకునే దీనస్థితికి వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రగల్భాలేనా?: 'యానిమల్ క్వారంటైన్' అంటూ ప్రభుత్వం పలికిన ప్రగల్భాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వాటిని ఎక్కడా ఇంప్లిమెంటేషన్ చేయకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.మోసపూరిత పాలన: దశాబ్దాలుగా టీడీపీ, వైకాపా పార్టీలు కేవలం అభివృద్ధి మాయమాటలతో సామాన్య ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. పేద రైతుల సమస్యలపై వారికి దశాబ్దాలుగా సమాధానం లేని విధంగా ఉందని ప్రశ్నించారు.

**ప్రభుత్వానికి డిమాండ్లు:**

చింతల తండాలో జరిగిన ఈ ఘోరమైన హత్య ఉదాంతంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.గ్రామాలలో పశు సంపదపై రైతులకు ఆశ కలిగించే విధంగా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.భూ కబ్జాదారులను పీడీ యాక్ట్‌ల వంటి కఠిన చట్టాలతో భయపెట్టి, గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జోనల్ ఇంచార్జ్, మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ గుండాల సైదులు యాదవ్, పట్టణ అధ్యక్షులు పఠాన్ జానీ బాషా, ప్రధాన కార్యదర్శి మాచర్ల రామారావు మరియు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కులాలను బట్టి న్యాయాలు జరుగుతున్నాయి

**- బీఎస్పీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు భూదాల బాబురావు**

**నరసరావుపేట నవంబర్ 03 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు జిల్లా కలెక్టర్ ని కలిసి అర్జి అందించిన బహుజన సమాజ్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు అనంతరం మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కులాలను బట్టి న్యాయాలు జరుగుతున్నాయా ఎస్టీ యానాదుల కుటుంబంలో వ్యక్తిని చంపేస్తే పట్టించుకోని ప్రభుత్వం అదే కాపు కుటుంబంలో జరిగితే ఆగ మేఘాల మీద వెళ్లి డబ్బులు ఫలాలు ఉద్యోగాలు ఇస్తున్నారు ఈ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీలకు న్యాయం అందని ద్రాక్షాలా మిగిలిపోయింది బీఎస్పీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు భూదాల బాబురావు మాట్లాడుతూ వినుకొండ పట్టణంలో %జు% ఎరుకల కులానికి చెందిన బాలినీ ఆదామును10.09.2020న అప్పటి వైసిపి ప్రభుత్వం వారి రెడ్డి కులానికి చెందిన కొంతమంది వ్యక్తులు అతి కిరాతకంగా నరికి చంపిన కేసులో ప్రభుత్వం ఇప్పటివరకు పట్టించుకోకపోవడం దారుణమని ఆ కుటుంబానికి కాంపెన్సేషన్ తో పాటు ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వ్యవసాయ భూమిని కేటాయించాలని బహుజన సమాజ్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు డిమాండ్ చేశారు భర్తను కోల్పోయిన ఆడబిడ్డ గత ఐదు సంవత్సరాలుగా కలెక్టర్ ఆఫీసుల చుట్టూ ఎస్పీ ఆఫీసులు చుట్టూ తిరగలేక తన కుటుంబాన్ని పోషించుకునే అల్లాడిపోతుందని తక్షణమే ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లాలో రెండు అగ్రకులానికి చెందిన వ్యక్తులు కారు ఢీకొట్టి చంపేస్తే అగ్రకులాల వారికి ఎలాంటి చట్టాలు లేకపోయినా తక్షణమే ఆ కుటుంబానికి 5 లక్షలు నష్టపరిహారం రెండు ఎకరాల భూమి ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చిన ఈ ప్రభుత్వాలు చట్టం ఉన్న ఎరుకల కులానికి చెందిన పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్యగా వర్ణించారు. అలాగే వినుకొండ మండలం నడిగడ్డ గ్రామ



పంచాయతీ పరిధిలో నర్సాయపాలెం పాకాలయందు నివాసం ఉంటున్న యానాదులు ఏడు కుటుంబానికి చెందినవారు గత 30 సంవత్సరాలుగా ఫారెస్ట్ భూమిని సాగు చేసుకుంటున్నారు భూమిలోని నిరుపేదలైన మాకు సాగులో ఉన్నటువంటి భూమికి ఆరో ఎఫ్ ఆర్ యాక్ట్ 2006 యాజమాన్య పాపను కల్పించి దాని యొక్క హద్దులను గుర్తించి ప్రీస్కూల్ ఎంజాయ్మెంట్ని ఇచ్చి , జీవనోపాధి కల్పించవలసిందిగా డిమాండ్ చేయడం చేశారు.

## భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయగారిపై జరిగిన దాడిని ఖండిస్తూ దాడికి పాల్పడిన సనాతన మనువాది రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షించాలిలి




**కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ 20:11:2025 న ఢిల్లీలో జరుగు మహా ధర్నాను జయప్రదం చేయండి రాష్ట్ర కోకన్వీనర్ మానికొండ శ్రీధర్ మాదిగ**

నందిగామ ప్రెస్ క్లబ్లు నందు భారత సుప్రీం కోర్టు న్యాయమూర్తి బి. ఆర్ గవాయి మీద దాడిని నిరసనగా దోషి ని శిక్షించాలని ఈ నెల 20.11.2025 న ఢిల్లీలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని ఎన్టీఆర్ జిల్లా కోకన్వీనర్ లికనకపూడి వెంకటరత్నం అధ్యక్షన ముఖ్య అధితిగా రాష్ట్ర కో కన్వీనర్ లిమానికొండ శ్రీధర్ పాల్గొని నందిగామ%ఎతీజూం% నాయకులతో ఉసురిపాటి బ్రహ్మయ్య నాయకత్వంలో చలో ఢిల్లీ కరపత్రాలు విడుదల చేయడం చేసినారు ఈ సందర్భంగా రాష్ట్ర కో కన్వీనర్ మానికొండ శ్రీధర్ మాట్లాడుతూ బి.ఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ ఆ చర్యల కు పాల్పడిన రాజేష్ కిషోర్ ను కటినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జరిగే ధర్నాను వందలాదిగా కార్యకర్తలు బయలుదేరి ఈ దేశంలో మేము బుద్ధుని జ్ఞానంతో జ్యోతిరావు పూలే ఆంక్షలు బిఆర్ అంబేద్కర్ ఆలోచన అక్షర హక్కుల పూర్తితో మహాధర్నాను జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నందిగామనియోజవర్గ ముఖ్య నాయకులు నంద్రు మరియదాసు, కంభంపాటి సూరి, మాదుగుల నాగమ్మ,నూకపోక జ్యోతి కంచికచర్ల మండలంకన్వీనర్ గద్దల కొండ తదితరులు పాల్గొన్నారు

